




# విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 24-07-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 274 పేజీలు : 8 వెల : 1 రూపాయి







## రూ.4వేల కోట్లతో వ్యవసాయ మార్కెటింగ్ బలోపేతం

### ● రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటింగ్ శాఖ తోడ్పడాలి

### ● కోల్డ్ స్టోరేజీ, గోడౌన్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష



అమరావతి: రాష్ట్రంలో రూ.4 వేల కోట్లతో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు సీఎం జగన్ తెలిపారు. మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించిన ఆయన.. ప్రతీ ఆర్బీకే పరిధిలో గోదాములు, గ్రేడింగ్ యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రతి మండలంలో ఓ శీతల గిడ్డంగి నిర్మించనున్నట్లు తెలిపారు. రైతులు పంటల సమాచారాన్ని రైతు భరోసా కేంద్రానికి తెలిపితే.. ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరుతుందన్నారు. రైతు తన పంటను అమ్మకునేలా మార్కెటింగ్ శాఖ తోడ్పాటునందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధరల స్థిరీకరణ నిధితో రైతులను ఆదుకోవాలన్నారు. సెప్టెంబర్‌కల్లా దీనికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అంతకుముందు అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పదిరోజుల్లో కార్యాచరణలోకి తీసుకురావాలన్నారు. స్కూళ్ల తరహాలోనే అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ 10 రకాల సదుపాయాలు ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల కార్యకలాపాలను మరింత పటిష్టం చేయాలని తెలిపారు.


గర్భిణీలు, బాలింతలు, 36 నెలల్లోపు శిశువులకు

తరువాయి 2లో..

## టాప్ 5 లోకి దూసుకొచ్చిన ముకేశ్ అంబానీ

ముంబై: రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ (63) ప్రపంచ కుబేరుల జాబితాలో శరవేగంగా దూసుకుపోతున్నారు. రిలయన్స్ టెలికాం విభాగం జియోలో వరుస భారీ పెట్టుబడులతో అంబానీ తాజాగా అత్యంత ధనవంతుల జాబితాలో 5వ స్థానానికి ఎగబాగారు. తద్వారా దిగ్గజ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్, టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్‌లను వెనక్కి నెట్టేశారు. ప్రపంచంలో టాప్ 10 బిలియనీర్స్‌లో ఏకైక ఆసియా వ్యక్తి రిలయెన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ కావడం విశేషం. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితా ప్రకారం 75.1 బిలియన్ డాలర్ల నికర విలువతో

తరువాయి 2లో..



## దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలు వాయిదా




న్యూఢిల్లీ: దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా వైరస్ విజృంభిస్తోంది. కరోనా కేసుల సంఖ్యల రోజురోజుకు పెరుగుతోంది. దీంతో దేశవ్యాప్తంగా పలు స్థానాల్లో జరగాల్సిన లోక్‌సభ, అసెంబ్లీ ఉప ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. కరోనా వైరస్, వరదల నేపథ్యంలో అసెంబ్లీ స్థానాల్లో జరగాల్సిన ఉప ఎన్నికలు వాయిదా వేసినట్లు గురువారం ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఆరు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో ఉపఎన్నికలు వాయిదా పడ్డాయి. ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ ఉప ఎన్నికలు సెప్టెంబర్ 7 వరకు నిర్వహించాల్సింది. తాజాగా ఎన్నికల సంఘం ప్రకటనతో అస్సాం, కేరళ, మధ్యప్రదేశ్, నాగాలాండ్, ఉత్తర ప్రదేశ్, జారండ్ రాష్ట్రాల్లో జరగాల్సిన ఉప ఎన్నికలు వాయిదా పడ్డాయి.

## 'బీసీలకు వెన్నుదన్నుగా సీఎం జగన్'

### మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖను తనకు ఇవ్వటం ఎంతో సంతోషం ఉందని మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు బీసీలందరికీ సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని ప్రాధాన్యత బీసీలకు సీఎం జగన్ ఇస్తున్నారని గుర్తుచేశారు. బీసీలకు ఏడాదిలోనే రూ. 22 వేల కోట్ల సంక్షేమ పథకాలిచ్చారని తెలిపారు. బీసీలకు రాజకీయ గుర్తింపునిచ్చింది సీఎం జగన్ ఒక్కరే అన్నారు. త్వరలో 52 కార్పొరేషన్లతో బీసీలకు గొప్ప మేలు జరగబోతోందని మంత్రి పేర్కొన్నారు. బీసీలకు నామినేటెడ్ పదవుల్లోనూ అధిక ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. బీసీలకు సీఎం జగన్ వెన్నుదన్నుగా నిలుస్తున్నారని తెలిపారు. బీసీలను చంద్రబాబు మోసం చేస్తే సీఎం జగన్ న్యాయం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జనాభాకు తగ్గట్టుగా బీసీలకు పథకాలు ఇస్తున్న ఏకైక సీఎం జగన్ అని కొనియాడారు. ఇక బుధవారం శ్రీనివాస వేణుగోపాలకృష్ణ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో బీసీ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన విషయం తెలిసిందే.

### ఆగస్టు 15 వేడుకలకు కరోనా యోధులు..

## మరోసారి అరుదైన గౌరవం


న్యూఢిల్లీ : కరోనా యోధులకు మరోసారి గౌరవం కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. కరోనా యోధులతో పాటు కరోనాను జయించిన వారిని వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవాలని కేంద్ర సూచించింది. కరోనా మహమ్మారితో ముందు వరుసలో ఉండి పోరాడుతున్న యోధులకు మరోసారి సముచిత గౌరవం అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి.

కొవిడ్ సంక్షోభ కాలంలో అత్యవసర, విశేష సేవలు అందించిన కరోనా వారియర్స్‌ను ఆగస్టు 15న స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, కరోనా కట్టడికి కృషి చేస్తున్న ఇతర అధికారులు, సిబ్బందికి ఈ గౌరవం కల్పించాలని సూచించింది. వీరితో పాటు కరోనా నుంచి కోలుకున్నవారినీ ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవాలని పేర్కొంది. కరోనా మహమ్మారి నేపథ్యంలో స్వాతంత్ర్య వేడుకలపై కేంద్ర ప్రభుత్వం గురువారం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర రాజధాని ప్రాంతాల్లో ఉదయం 9 గంటలకు వేడుకలను నిర్వహించాలని సూచించింది. వైరస్ వ్యాప్తి దృష్ట్యా వేడుకల్లో పరిమిత సంఖ్యలో పాల్గొనేలా చూడాలని నిర్దేశించింది. భారీ స్థాయిలో జనం పాల్గొన కుండా చూడాలని కోరింది.

జిల్లా కేంద్రాల్లో నిర్వహించే వేడుకలకు, గ్రామ పంచాయతీలకు కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజు రాజ్‌భవన్‌లో నిర్వహించే ఎట్‌హోం కార్యక్రమం నిర్వహణపై నిర్ణయాన్ని గవర్నర్లకే వదలిపెట్టింది.

కరోనా యోధులకు భారత త్రివిధ దళాలు ఇప్పటికే ఘనంగా జేజేలు పలికిన విషయం తెలిసిందే. కొవిడ్ ఆస్పత్రులపై పూలవర్షం కురిపించడం ద్వారా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గౌరవం సమర్పించగా.. ఇండియన్ నేవీ యుద్ధ నౌకలపై దీపాలు వెలిగించింది.

## ఏపీలో కొత్తగా 7,988 కరోనా కేసులు




విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 7,998 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 72,711కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. గడిచిన 24 గంటల్లో 58,052 శాంపిల్స్‌ను పరీక్షించగా 7,998 మందికి కరోనా నిర్ధారణ అయినట్టు పేర్కొంది. తాజాగా కరోనా నుంచి కోలుకున్న 5,428 మంది డిశ్చార్జ్ కావడంతో.. ఇప్పటివరకు కోలుకున్నవారి సంఖ్య 37,555కి చేరింది.ప్రస్తుతం రాష్ట్రంలో 34,272 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. కొత్తగా కరోనాతో 61 మంది మృతిచెందడంతో మొత్తం మరణాల సంఖ్య 884గా నమోదైంది. మరోవైపు రాష్ట్రంలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 14,93,879 శాంపిల్స్ పరీక్షించారు.

## అన్ని ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ఆగస్టు 15న ఇళ్ల పట్టాలు..

### రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : పర్యావరణాన్ని పరిరక్షించడం మానవ మనుగడకు అత్యంత ఆవశ్యకమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. 71 వ వన మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం నాడు ఆయన ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన కరువు కాటకాల నివారణకు మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. వన మహోత్సవాల సందర్భంగా జిల్లాలో 3 కోట్ల 31 లక్షల మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 2 లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆ లబ్ధి దారులకు మొక్కలు పంపిణీ చేస్తామని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 1000 పార్కులలో చెట్లను పెంచి హరిత విశాఖ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు భౌతిక దూరం పాటించాలని, మాస్కు ధరించాలని, శానిటైజర్ వినియోగించాలని, వ్యాక్సిన్ వచ్చేవరకు జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 13 జిల్లాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. తమకు అన్ని ప్రాంతాలు,వర్గాలు సమానమని తెలిపారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

"అవినీతి లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంకల్పం. వివక్ష, అవినీతి లేకుండా గడిచిన ఏడాది కాలంలో రూ.45 వేల కోట్ల సంక్షేమ పథకాలు అమలు చేశాం. ప్రాంతాలు,కులాల మధ్య ప్రతిపక్ష నేత చంద్రబాబు చిచ్చుపెట్టాలని చూస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి టీడీపీ అవరోధంగా మారింది. కుట్రతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. రోజుకో ప్రచారంతో విశాఖపై విషం చిమ్ముతున్నారు. విశాఖకు తుఫానుల ముప్పు ఉందని, రెండుగా చీలిక అంటూ పలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. విశాఖ నుంచి విజయనగరానికి రాజధాని మారుతుందంటూ అసత్యాలను వ్యాపింప చేస్తున్నారు. చంద్రబాబు,

తరువాయి 8లో..




# అట్టడుగు వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత

## - కృష్ణదాస్ కు ఉప ముఖ్యమంత్రి, మంత్రి పదవి హర్షణీయం

## - వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం .....



మురళీనగర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివై ఎస్ జగన్ మోహన్ రెడ్డి బీసీ వర్గానికి చెందిన వెలమ కులస్తుడు ధర్మాన కృష్ణ దాస్ కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వడం హర్షణీయం అని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం అన్నారు. ఈ మేరకు విశాఖపట్నం మురళీనగర్ వెలమ సంక్షేమ సంఘ కార్యాలయం లో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు .ఈ సందర్భముగా రొంగలి జగన్నాధం మాట్లాడుతూ పార్టీపై చూపిన విశ్వసనీయతకు, పనిలో చూపిన దక్షతకు ఇద్దరికీ సముచిత గౌరవం లభించింది. ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని ఆది నుంచి వైఎస్ జగన్ వెన్నంటే నడిచిన ధర్మాన కృష్ణదాస్ ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఎమ్మెల్యేగా గెలిచినా పాలనా పద్ధతుల్లో చూపిన చొరవ, సమస్యల పరిష్కారంలో ప్రదర్శించిన చతురత కృష్ణ దాస్ ను మంత్రిని చేసింది. . సిక్కోలుపై వైఎస్ జగన్ తన ప్రేమను మరోసారి ఇలా చాటుకున్నారు. అదే విధముగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వికేంద్రీకరణలో భాగంగా విశాఖను పరిపాలనా రాజధానిగా, విశాఖకు మెట్రో రైలు మార్గం తేవడము శుభసూచకమన్నారు .

శ్రీకాకుళం జిల్లాపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తన అభిమానాన్ని మరోసారి చూ పించుకున్నారు. ఇప్పటికే ఉద్దానం కిడ్నీ పరిష్కార బాధ్య తను భుజానికెత్తుకున్నారు. రీసెర్చ్ సెంటర్తో పాటు ఆస్ప త్రి నిర్మిస్తున్నారు. మత్స్యకారుల వలసలు తగ్గించేందుకు జెట్టీ, ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రవాణా, ఎగుమతుల కోసం భావనపాడు పోర్టు నిర్మాణానికి వడివడిగా అడుగులు వేయిస్తున్నారు. మరోవైపు అధికారంలోకి వచ్చిన తొలి కేబినెట్లో బీసీ వర్గాలకు ఇద్దరి నేతలకు అగ్రతాంబూలం ఇచ్చారు. ఒకర్ని స్పీకర్ని చేయగా, మరొకర్ని మంత్రిని చేశా రు. అంతటితో ఆగకుండా మరో వెనకబడిన వర్గానికి చెందిన విద్యావంతుడికి మంత్రి వర్గంలో చోటు కల్పించారు. మత్స్యకార కుటుంబానికి చెందిన పలాస ఎమ్మెల్యే సీదిరి అప్పలరాజుకు మంత్రి పదవి కట్టబెట్టి సిక్కోలుకు రాజకీయంగా, అధికారికంగా పెద్దపీట వేశారు. దీంతోపాటే మంత్రి కృష్ణదాస్కు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చి గౌరవాన్ని పెంచారు.

ఒకవైపు అనుభవజ్ఞులకు పెద్దపీట వేస్తూనే, వినయ విధేయతతో పనిచేసే వారికి పట్టం కడుతూ కొత్త తరాన్ని వైఎస్ జగన్ ప్రోత్సహిస్తున్నారు. వెనకబడిన వారిలో అన్ని వర్గాలను పైకి తీసుకొచ్చేందుకు తనదైన ప్రయత్నాలు చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఇంతవరకు మత్స్యకార సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చిన దాఖలాల్లేవు. దాన్ని తిరగ రాస్తూ ఉత్తరాంధ్రలో, అదీ వెనకబడినఉత్తరాంధ్ర జిల్లా అయిన శ్రీకాకుళం జిల్లాలోని అట్టడుగు వర్గానికి చెందిన మత్స్యకార సామాజిక వర్గ నేత, కొత్త రక్తం సీదిరి అప్పలరాజుకు మంత్రి పదవి ఇచ్చి బీసీలపై ఉన్న గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పటికే బీసీకి చెందిన త మ్మినేని సీతారాంను స్పీకర్గా కూర్చోబెట్టి, మరో బీసీ వర్గానికి చెందిన ధర్మా న కృష్ణదాస్ను మంత్రిని చేశారు.

రాజకీయాల్లో ఉండాలంటే కుటుంబ నేప థ్యం ఉండాలని, డబ్బులుంటేనే రాజకీయం చేయగలమని, అనుభవం ఉంటేనే అందలమెక్కుతామనే రోజులకు వైఎస్ జగన్మోహన్రెడ్డి చెక్ పెట్టారు. దక్షత ఉంటే సాధారణ వ్యక్తిని సైతం ఉన్నత పదవిలో కూర్చోబెట్టొచ్చని చేసి చూపించారు. దాసన్నకు ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టి విధేయతకు ఎప్పుడూ పార్టీ, ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిరూపించారు.తదనంతరం స్టేట్ సీ ఈ సి సభ్యుడు పైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ మృదు స్వభావి... సౌమ్యు డు.. ఇతరులకు సహాయపడాలనే మంచి మనసున్న వాడు.. వివాద రహితుడు. ఇవే ధర్మాన కృష్ణదాస్ను రాజకీయంగా ముందుకు నడిపిస్తున్నాయి. ఏ స్థాయి లో ఉన్నా సామాన్యుడిగా నడవడమే తన సహజ తత్వమని తెలియజేసే నేత ఆయన. పార్టీ పట్ల వినయం, అధినేతపై విధేయత ఆయన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. అభిమానించే నేత కోసం ఎమ్మెల్యే పదవిని సైతం తృణపాయంగా వదిలేసి, కష్టాల్లో అండగా నిలిచి తాను కష్టాలను చవి చూసి రాజకీయంగా ఎదురీదిన నేతగా జిల్లాలో తనకంటూ ఓ చరిత్ర లిఖించుకున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా జగన్ వెంటే తాను అని పట్టుదలతో ఉండిపోయారు.

ఆ విధేయతే శ్రీకాకుళం జిల్లా నుంచి తొలి ఉపముఖ్యమంత్రిగా ఎదిగేందుకు దోహదపడింది. 2019 ఎన్నికల్లో గెలిచిన కృష్ణదాస్కు సీఎం వైఎస్ జగన్ మంత్రి పదవి ఇచ్చారు. కీలకమైన రోడ్లు, భవనాల శాఖను అప్పగించా రు. నాటి నుంచి మచ్చ లేకుండా పనిచేస్తూ వచ్చారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ మంచితనం, నడవడికే ఇప్పుడు మరో అడుగు ముందుకు తీసుకెళ్లింది. కార్యక్రములో విశాఖ మురళీనగర్ మాధవధార వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాసాల సూర్యనారాయణ , కార్యదర్శి వెన్నెల సూర్యనారాయణ ,కోశాధికారి లాలం జానకి రామ్, ఉపాధ్యక్షుడు పి సన్యాసి రావు, 49 వార్డ్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి అల్లు శంకర రావు ,అధిక సంఖ్యలో వెలమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రూ.4వేల కోట్లతో వ్యవసాయ మార్కెటింగ్ బలోపేతం

ఒకలాంటి కార్యలాపాలు, 36 నెలల నుంచి 72 నెలల పిల్లలకు మరో విధంగా ఉండాలని సీఎం అన్నారు. ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ-2లపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. స్కూళ్లలోనే ప్రీ ప్రైమరీ బోధన ఉంటే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. సక్రమంగా ఆలోచనలు చేసి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ-2 సిలబస్పైనా పరిశీలన చేయాలన్నారు. అంగన్వాడీ పిల్లల్లో లెర్నింగ్ స్కిల్స్ కోసం టూల్స్, టీవీ, ప్రత్యేక పుస్తకాలు ఉండాలన్నారు. ప్రసవం కాగానే మహిళలకు రూ.5 వేలు ఆరోగ్య ఆసరా కింద అందించేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ అమలు తీరుపై బలమైన పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

## టాప్ 5 లోకి దూసుకొచ్చిన ముకేశ్ అంబానీ

ముఖేష్ అంబానీ 5వ స్థానానికి చేరుకున్నారు. బర్క్షైర్ హాత్వే సీఈఓ వారెన్ బఫెట్ను వెనక్కి నెట్టేశారు ముఖేష్ అంబానీ. ఫేస్బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్ బర్గ్ తర్వాతి స్థానంలో అంబానీ ఉన్నారు. మార్క్ జుకర్ బర్గ్ 88.1 బిలియన్ డాలర్ల నికర విలువతో 4వ స్థానంలో ఉన్నారు. మరోవైపు 5వ స్థానం కోసం ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా అధినేత ఎలాన్ మస్క్, అంబానీ మధ్య భారీ పోటీ నెలకొంది. టెస్లా షేర్ల ధర భారీగా పెరగడంతో మస్క్ నికర సంపద 74 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ జాబితాలో 185.8 బిలియన్ డాలర్లతో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ టాప్ టాప్ ప్లేస్లో ఉండగా, 113.1 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, మూడో స్థానంలో లగ్జరీ గూడ్స్ ఎల్వీహెచ్ బ్రాండ్ మోయిట్ హెన్నెస్సీ ఛైర్మన్ బెర్నార్డ్ అర్నాల్ట్ ఫ్యామిలీ ఉంది. 89 బిలియన్ డాలర్ల నికర విలువతో నాలుగో స్థానంలో మార్క్ జుకర్ బర్గ్, ఆరో స్థానంలో వారెన్ బఫెట్, ఏడో స్థానంలో ఒరాకిల్ కార్పొరేషన్ ఫౌండర్ లార్రీ ఎల్లిసన్, ఎనిమిదో స్థానంలో మైక్రోసాఫ్ట్ మాజీ సీఈఓ స్టీవ్ బాల్మర్, పదో స్థానంలో గూగుల్ కోఫౌండర్ లారీ పేజ్ ఉన్నారు.

## మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది



శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జె నివాస్ చెప్పారు. ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాల యంలో వివిధ విభాగాల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇచ్ఛా పురంలో కరోనా కేసులు పెరుగుతున్నాయని, కంటైన్మెంట్ జోన్స్ పెరుగుతున్నాయని అన్నారు. స్లమ్ ఏరియా లో, కంటైన్మెంట్ జోన్స్ లో ప్రతి ఇంటి నుండి శాంపిల్స్ సేకరించి వేగవంతం చేయాలని వివరించారు. బేల్లుపడ, రత్తకన్న , కండర వీధులలో కరోనా మరింత వేగవంతం అవుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో పరీక్షలు జరపటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం.వినోద్ బాబు, కమీషనర్ రామలక్ష్మి, వైద్య సిబ్బందికి ఇతర అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.

## వరుసగా రెండో రోజు 29వేల మంది రికవరీ

దిల్లీ: భారత్లో కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ కోలుకుంటున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. వరుసగా రెండో రోజూ దేశవ్యాప్తంగా గత 24 గంటల్లో 29,557 మంది కరోనా బారి నుంచి కోలుకున్నట్లు కేంద్ర వైద్యారోగ్యశాఖ వర్గాలు గురువారం వెల్లడించాయి. అలానే దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 63.18 శాతం ఉండగా, మరణాల రేటు 2.41కి పడిపోయినట్లు వైద్యారోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. కరోనా బారిన పడిన వారిలో ఎక్కువ మంది వ్యాధి నుంచి వేగంగా కోలుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 7,82,606 మంది కరోనా నుంచి కోలుకోగా, 4,26,167 మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కరోనా వైరస్ కట్టడికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల ద్వారానే ఈ పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు. కంటైన్మెంట్ జోన్ల ఏర్పాటు, పరీక్షలు పెంచడం, సరైన చికిత్సను అందించడం వంటి అంశాలపై కేంద్ర వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలోని జాయింట్ మానిటరింగ్ గ్రూపులు రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు దిశా నిర్దేశం చేయడంతో ఇవి సాధ్యమయ్యాయని తెలిపారు.

## క్షణాల్లో కరోనాను గుర్తించే యాప్

ఢిల్లీ : ఆర్కే పురం డీపీఎస్లో విద్యను అభ్యసిస్తున్న 17 ఏళ్ల ఢిల్లీకి చెందిన ఆర్యన్ గులాటి కోవిడ్-19తోపాటూ ఊపిరితిత్తుల సమస్యలను సులభంగా గుర్తించే వెబ్ ఆధారిత యాప్ 'లంగ్ఏఐ'ను తయారు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ యాప్తో హెచ్ఆర్డీ మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆత్మనిర్భర్ భారత్ ఐడియాథాన్లో సత్తాచాటిన అతిపిన్న వయస్కుడిగా నిలిచాడు. కేవలం 3 నుంచి 5 సెకన్ల వ్యవధిలో ఊపిరితిత్తుల్లో ఉన్న సమస్యలను లంగ్ఏఐ యాప్ గుర్తించగలు గుతుంది. ఆత్మనిర్భర భారత్ ఐడియాథాన్లో సస్టైనబుల్ ఎన్విరాన్మెంట్ విభాగంలో ఆర్యన్ గులాటి విజేతగా నిలిచాడు. అతను తయారు చేసిన వెబ్-ఆధారిత అప్లికేషన్ లంగ్ఏఐతో కోవిడ్-19, ఊపిరితిత్తుల క్యాన్సర్, న్యుమోనియా, క్షయలతో పాటూ వివిధ రకాల ఊపిరితిత్తుల సమస్యలను సులభంగా గుర్తించవచ్చు. ఐడియాథాన్లోని ఐదు విభాగాలలో ఐదుగురు విజేతల్లో ఆర్యన్ అతి పిన్నవయస్కుడు. జాతీయ స్థాయిలో లంగ్ఏఐ యాప్ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 2 లక్షల రూపాయలను ఆర్యన్కు ప్రోత్సాహకంగా అందించింది.

**లంగ్ఏఐ ఎలా పనిచేస్తుందంటే..**

మీరు చేయవలసిందల్లా లంగ్ఏఐ వెబ్సైట్లో ఛాతీ ఎక్స్-రే లేదా సీటీ స్కాన్ను అప్లోడ్ చేయాలి. అనంతరం కేవలం 3 నుండి 5 సెకన్లలోపు ఫలితాన్ని పొందుతారు. వెబ్సైట్ 90శాతానికి పైగా ఖచ్చితత్వ రేటింగ్ను కలిగి ఉంది. వెబ్సైట్లోని ఆటోమేటిక్ మెసేజింగ్ సిస్టమ్ ద్వారా మీరు లంగ్ఏఐ ఫలితాన్ని వివిధ వైద్యులు, ఆసుపత్రులకు పంపవచ్చు. రిపోర్టులో కోవిడ్- 19 పాజిటివ్గా తేలినట్టయితే, వెబ్సైట్లోనే చికిత్సా సమాచారంతోపాటూ సమీప ఆసుపత్రుల వివరాలు బాధితుడికి అందుబాటులో ఉంటాయి. 'కరోనా పరీక్షలను వేగంగా, ఖచ్చితంగా, మరీ ముఖ్యంగా ప్రస్తుత పరీక్షా పద్ధతుల మాదిరిగా కాకుండా రోగులతో ముఖాముఖిలేకుండానే గుర్తించే ప్రక్రియను కనుగొనాలని అనుకున్నాను' అని ఆర్యన్ అన్నారు. లంగ్ఏఐ అప్లికేషన్ ఓపెన్ డొమైన్లో అందుబాటులో లేనప్పటికీ, మరింత విశ్లేషణ, తదుపరి పరీక్షల కోసం ఐసీఎమ్ఆర్తో ఆర్యన్ చర్చలు జరుపుతున్నాడు.

## నీరా స్టాల్ నిర్మాణానికి కేటీఆర్ శంకుస్థాపన

హైదరాబాద్: నీరా స్టాల్ గౌడ వృత్తి దారుల అస్తిత్వానికి ప్రతికగా నిలుస్తుందని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లోనే గౌడలకు మేలు చేసే విధంగా రూ.16కోట్ల వృత్తి పన్ను బకాయిలను రద్దు చేసినట్లు వివరించారు. హైదరాబాద్ నక్లెస్ రోడ్డులో నీరా స్టాల్ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మంత్రులు శ్రీనివాస్గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. 15 రకాల ఔషధగుణాలు కలిగిన నీరాను మున్ముందు ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి శ్రీనివాస్గౌడ్ పేర్కొన్నారు.

## 'చంద్రబాబు ప్రజల్లో ఉండి విమర్శిస్తే బాగుండేది'



తాడేపల్లి : చంద్రబాబు నాయుడు ప్రజల్లో ఉండి విమర్శలు చేస్తే బాగుండేది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేరుగ నాగార్జున అన్నారు. చంద్రబాబు ట్విటర్, జూమ్ మీడియా సమావేశాలతో విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దళితులపై చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. దళితులు, బీసీల మధ్య తగాదాలు పెట్టి చంద్రబాబు సంతోషపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా అధికారంలో లేనపుడు మరొక విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని మేరుగ నాగార్జున ధ్వజమెత్తారు. దళితుల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా అని హేళన చేసిన వ్యక్తి చంద్రబాబు అని నిప్పులు చెరిగారు. దళిత మహిళను ఎప్పుడైనా హెూం మంత్రి చేశావా అని చంద్రబాబుని ప్రశ్నించారు. దళితులకు ఇచ్చే ఇళ్ల పట్టాలను కోర్టులకు వెళ్లి చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. అంబేడ్కర్ విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేస్తానని చెప్పి చంద్రబాబు మోసం చేశారని గుర్తు చేశారు. దళితులు బాగుపడకూడదని ఇంగ్లీషు మీడియంను చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. దళితులు శుభ్రంగా ఉండరన్న వారికి చంద్రబాబు మంత్రి పదవులు కట్టబెట్టారని తెలిపారు. దళిత పక్ష పాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. దళితులకు అన్యాయం జరిగితే సీఎం జగన్ సహించరన్నారు. దళితులపై దాడి చేసిన వారిపై చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. టీడీపీలో దగాపడ్డ దళితుడు వర్ల రామయ్య అన్నారు. దళితుల్లో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అన్న చంద్రబాబుపై వర్ల రామయ్య మానవ హక్కుల కమిషన్కు లేఖ రాయాలని సూచించారు.

గ్రామ వార్డు సచివాలయాల ద్వారా బడుగుబాలహీన వర్గాలు వారికి సీఎం జగన్ ఉద్యోగ అవకాశాలు కల్పించారని పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. బాబు వస్తే జాబ్ వస్తుందని చెప్పి అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్నారు. రాష్ట్ర చరిత్రలో దళిత మహిళను హెూం మంత్రిగా చేసిన ఘనత సీఎం జగన్కే దక్కుతుందని తెలిపారు.

తన కేబినెట్లో నలుగురు ఎస్సీలకు మంత్రులుగా అవకాశం కల్పించారని చెప్పారు. నామినేటెడ్ పదవులు పనుల్లో బడుగుబలహీన వర్గాల వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. 60శాతం మంది బడుగుబలహీన వర్గాల వారికి తన మంత్రి వర్గంలో అవకాశం కల్పించారన్నారు. తనకు రాజకీయ భవిష్యత్ ఉండదనే ఉద్దేశ్యంతో చంద్రబాబు కోర్టుల్లో ఇళ్ల స్థలాలపై కేసులు వేస్తున్నారని మండిపడ్డారు. దళితులకు మేలు జరగాలనే ఉద్దేశంతోనే ఎస్సీ కార్పొరేషన్ను మూడుగా విభజించారని తెలిపారు.

# 3 రాజధానులతో అభివృద్ధి.. ఓ కలే

## వికేంద్రీకరణ గురించి వైకాపా అప్పుడే చెప్పాల్సింది

## నాయకులే కరోనా అలా వచ్చి వెళ్లిపోతుందని చెప్పడమేంటి?



అమరావతి: తాము అధికారంలోకి వస్తే పరిపాలన వికేంద్రీకరణ పేరిట మూడు రాజధానులు చేస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడే వైకాపా చెప్పి ఉండాల్సిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అప్పుడే చెప్పి ఉంటే అమరావతి రాజధానికి రైతులు అన్ని ఎకరాలు భూమి ఇచ్చేవారు కాదేమోనని అన్నారు. అధికారంలోకి వచ్చి రకరకాల కారణాలు చెప్పి రాజధాని మారుస్తామనడం రైతులను వంచించడమేనని ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. రైతుల కన్నీరు పాలకులకు మంచిది కాదని హితవు పలికారు. ఈ మేరకు జనసేన సోషల్మీడియా విభాగానికి పలు అంశాలపై పవన్ మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనల నేపథ్యంలో ఈ విధంగా స్పందిస్తున్నట్లు చెప్పారు.

మూడు రాజధానులూ ఓ కలే!

“మూడు రాజధానుల అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేశాం కాబట్టి మండలిలో ఆమోదం అవసరం లేదని ఆ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ పంపింది. ఇప్పుడు నిర్ణయం కోసం అందరం వేచి చూస్తున్నాం. అప్పటి తెదేపా రాజధాని విషయంలో అంత భూమిని సేకరించడమే తప్పు. రైతుల దగ్గర నుంచి ఇన్ని భూములు తీసుకుని సింగపూర్ తరహా రాజధాని అన్నారు. అక్కడున్న వ్యవస్థ ఇక్కడ ఉన్నప్పుడే అది సాధ్యం. ఎప్పటికైనా ఇబ్బంది అవుతుందని ఆనాడే చెప్పా. ఈ రోజు భూములిచ్చిన రైతులు నష్టపోతున్నారు. కాబట్టి వాళ్లకు జనసేన తరపున అండగా ఉంటాం. కేవలం రాజధానులు విడగొట్టినంత మాత్రాన అభివృద్ధి జరుగుతుందనేది ఓ కాన్సెప్ట్ మాత్రమే. తెదేపా చెప్పిన సింగపూర్ కాన్సెప్ట్ లాంటిదే ఇది కూడా. ఒకవేళ భూముల విషయంలో అవకతవకలు జరిగి ఉంటే సరిచేసి ముందుకు వెళ్లాలి తప్ప.. ఇలా చేస్తే మరో నందిగ్రాం అయ్యే అవకాశం ఉంది” అని పవన్ హెచ్చరించారు. “తెదేపా-వైకాపా ఆధిపత్య పోరులో రైతులు నలిగిపోతున్నారు. వాళ్లు భూములిచ్చింది ఏపీ ప్రభుత్వానికి. అది దృష్టిలో పెట్టుకుని రైతులకు అందరూ అండగా నిలబడాలి. రాజధానిగా అమరావతిని ఆనాడు అందరూ అంగీకరించారు.

వైకాపా అప్పుడు ప్రతిపక్షంలో ఉంది. ఆ రోజే గనుక మేం మూడు రాజధానులనే నమ్ముతాం అని చెప్పి ఉంటే ఇన్ని వేల ఎకరాలను రైతులు ఇచ్చేవారు కాదు. ఇప్పుడు రకరకాల కారణాలు చెప్పి రాజధాని మారుస్తామంటే రైతులను వంచించనవాళ్లమవుతాం. రైతులని ఇబ్బందిపెట్టడం సరికాదు. వారి కన్నీళ్లు మంచిది కాదు” అని పవన్ కల్యాణ్ అన్నారు. మనఃస్ఫూర్తిగానే ట్వీట్ చేశా..గానీ

“ కరోనా అనేది ప్రపంచం మొత్తానికి వచ్చిన ఆపద. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాల సంసిద్ధతతో ఉంటే దాని తీవ్రతను తగ్గించొచ్చు. దేశంలో రెండు నెలల పాటు విధించిన లాక్డౌన్ సమయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదు. టెస్టింగ్ విషయంలో చాలా బాగా చేస్తున్నారని ఇటీవల మనః స్ఫూర్తిగానే ట్వీట్ చేశా. కానీ, పాజిటివ్ అని తేలిన తర్వాత రోగులు ఆస్పత్రికి వెళితే అక్కడ సరైన సదుపాయాలు ఉండడం లేదు. ఇంట్లో ఒక్కరికి వస్తే మిగిలినవారిని కూడా ఇంట్లోనే ఉండాలని యంత్రాంగం చెబుతోందని నా దృష్టికి వచ్చింది. ఈ మహమ్మారికి వ్యాక్సిన్ వచ్చే వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలి. అలాంటిది

రాష్ట్రాన్ని నడిపే వ్యక్తులే 'అలా వచ్చి వెళ్లిపోతుంది' అని అనడం సరికాదు. అదే జాగ్రత్తలు చెబితే క్షేత్ర స్థాయిలో సామాన్య జనానికి కూడా కరోనా తీవ్రత అర్థమవుతుంది” అని పవన్ అన్నారు.

# కొత్తరసాలమ్మ కాలనీలో బ్లీచింగ్ హైడ్రోక్లోరైడ్ ద్రావణం పిచికారీ



గాజువాక: జీవీఎంసీ 86 వ వార్డు రసాలమ్మ కాలనీలో టీడీపీ సీనియర్ నాయకులు లేళ్ళ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కొత్త రసలమ్మ కాలనీలో కరోనా నిర్మూలనకు బ్లీచింగ్ చల్లి, హైడ్రోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. ఈ సందర్భంగా లేళ్ళ కోటేశ్వరరావు మాట్లాడుతూ కారోన పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బుధవారం కొంత మందికి కరోనా వ్యాధి సోకడం వలన అక్కడ ప్రజలు ఎక్కువగా బయపడుతున్నదున్న వలన గ్రామానికి వెళ్ళి గ్రామం మొత్తం బ్లీచింగ్ పౌడర్ మరియు సోడియం హైపో క్లోరైడ్ ద్రావకాన్ని పిచికారీ చేయించినట్లు తెలిపారు. నిన్న ఒక్కరోజే విశాఖ జిల్లాలో 1000కి పైన కొత్త కోసులు రావడం వలన త్రివ అసంతృప్తి వ్యక్తం చేశారు. కరోనా వ్యాది వచ్చిన వారికి ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందరికీ మెరుగైన బోజన సదుపాయం చేయాలని కోరారు. కరోనా వ్యాధి గ్రస్తులను నెలపై పడుకో పెట్టడం అమానుషం అని అన్నారు. కరోనా వ్యాధి రాకుండా అరికట్టేందుకు ఈ ప్రభుత్వం విఫలం అయింది ధ్వజమెత్తారు. ఈ కార్య క్రమం లో పోపురీ శ్రీరామ్ మూర్తి, చళ్లగుల్ల శ్రీనివాస్, వెంకట అప్పారావు, రమేష్ తదుపరి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కరోనా సమస్యల పరిష్కారానికై వైసీపీ ప్రభుత్వంపై సమరభేరి



విశాఖపట్నం : రాష్ట్రం లో కరోనా రోజురోజుకు విజృంభిస్తుంది. వైసీపీ ప్రభుత్వం చేతగానితనం తో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. ఇప్పటికే కరోనా కేసులు 50 వేలు దాటిపోయాయి. దాదాపు 700 మంది మృతి చెందారు.

మన విజయనగరం జిల్లా పరిస్థితి చూస్తే మొదట రాష్ట్రం లో ఒక పాజిటివ్ కేసు నమోదు అవ్వక, గ్రీన్ జోన్ లో ఉన్న ప్రాంతాన్ని రెడ్ జోన్ లో వెళ్లిన కారణాలను విశ్లేషించుకుంటే అప్పుడు వైద్యులు, అధికారులు, పోలీసులు, మున్సిపల్ వర్కర్లు, అందరు మంచి వాతావరణంలో పని చేయడం జరిగింది. లాక్ డౌన్ సడలింపులు ఇచ్చి, మద్యం దుకాణాలు తెరిచిన నాటి నుండి జిల్లా లో కరోనా కేసులు వేల సంఖ్యలో పెరగడం మొదలయిందని అన్నారు. విచ్చలవిడి తనంతో మద్యం దుకాణాల వద్ద సామజిక దూరం పాటించకపోవడం, లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘిచడం వంటి వలన కరోనా వ్యాప్తి పెరుగుతుంది. విజయనగరం లో ప్రస్తుత భయంకర పరిస్థితి చూసి వ్యాపారస్తులు అందరు స్వచ్చందంగా లాక్ డౌన్ పాటించు చున్నారు. చిన్న వ్యాపారాలు చేసుకునే కిల్లి కొట్టు, టీ కొట్టు వంటివారు కూడా బాధ్యతతో కోరిన కట్టడికి పూర్తి సహకారం అందిస్తున్నారు.

చిన్న చిన్న వ్యాపారులకు ఒక న్యాయం, ప్రభుత్వాలకు ఒక న్యాయమా? కరోనా విపత్కర పరిస్థితుల వలన ఆదాయం లేక కుటుంబాలు, మహిళలు ఇబ్బందులు పడుతుంటే పెంచిన మద్యం ధరల వలన మరింత కష్టాల్లో కూరుకుపోతున్నారు. మద్యం అమ్మకలకు స్థానిక నాయకుల సహకారం ఉన్నట్లు కనిపిస్తున్నది, బెల్టు షాపులు ఉండవని, దశల వారీగా మద్యం అమ్మకాలు తగ్గిస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే మద్యం అమ్మకాలు నిలిపివేసి, సామజిక బాధ్యతతో కరోనా వ్యాప్తిని నివారించాలని డిమాండ్ చేస్తున్నాము.

దీని పై ఒక కమిటీ వేసి కరోనా నివారణకు చర్యలు తీసుకోవాలి.కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, తెలుగు యువత నాయకులు గోలగాన సురేంద్ర, పాగిరి పైడిరాజు, పోలినేటి మహేష్, షేక్ బాషా, వారణాసి మల్లి బాబు, రమేష్ (చినబాబు), మద్దిల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ బాధితులను పరామర్శించిన ఐటీడీఏ పిఓ



పాడేరు : కోవిడ్ బాధితులకు అన్ని రకాలుగా సేవలు అందిస్తామని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డా.వెంకటేశ్వర్ సలిజమాల అన్నారు. గురువారం స్థానిక వై టి సి లో ఏర్పాటు చేసిన కోవిడ్ కేంద్రాన్ని సందర్శించి కోవిడ్ కేంద్రంలో ఉన్న కరోనా బాధితులను పరామర్శించారు. కోవిడ్ బాధితులతో ముఖాముఖి మాట్లాడి అక్కడ అందుతున్న సేవలను అడిగితెలుసుకున్నారు.

కోవిడ్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోవిడ్ కేంద్రంలో ఉండి వైద్య సేవలు పొందాలన్నారు. కోవిడ్ కేంద్రంలో ఉన్నసమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కోవిడ్ బాధితులకు నాణ్యమైన మెనూ అందించాలని అధికారులను ఆదేశించారు. ఎవరు అధైర్య పడవద్దని భోరోసా ఇచ్చారు. వైద్యులు ఇచ్చిన సూచనలు పాటించాలని చెప్పారు.

ఈ కార్యమమలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి.విజయకుమర్, డా.కృష్ణారావు, డా.ప్రవీణ్ వర్మ, ఎడి ఎహెచ్ ఓ డా.లీలప్రసాద్,డా.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోర్టు హైస్కూల్‌ను ఎప్పటిలాగా కొనసాగించాలి

**- స్కూలు తరలిస్తే విద్యార్థుల భవిష్యత్తు అంధకారం**
**- నాడు నేడు పథకం ద్వారా ఈ స్కూల్ ను అభివృద్ధి పరచాలి**
**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి డిమాండ్**



విశాఖ సిటీ: విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 50 సంవత్సరాల నుంచి నడుపుతున్న పోర్ట్ హై స్కూల్ ను ఆపివేయడం పోర్టు యాజమాన్యం కి ఇది సమంజసం కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి ఆరోపించారు. గురువారం ఉదయం సాలిగ్రామం పురం లో ఉన్న పోర్ట్ హై స్కూల్ కు అఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి వెళ్లి సందర్శించారు, ఇదే స్కూల్లో ప్రతి సంవత్సరం 500 పైగా అడ్మిషన్లు జరుగుతున్నాయని అలాగే రెండు వేల మంది విద్యార్థులు ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకుంటున్నారు. ఇప్పుడు అందరి పరిస్థితి ప్రశ్నార్థకంగా ఉంది ఇందులో చదువుతున్న విద్యార్థులు ఇక్కడ చుట్టుపక్కల ఉన్న కైలాసపురం, సాలిగ్రామ పురం, తాటి చెట్ల పాలెం, మురళి నగర్, తదితర ప్రాంతాల నుంచి పేద కుటుంబాల పిల్లలు వచ్చి ఇక్కడ చదువుకుంటున్నారు ఇప్పుడు వీళ్లు ప్రైవేట్ స్కూల్లో చదువుకునే పరిస్థితి లేదు ఒకవేళ పోర్ట్ యాజమాన్యం నిర్వహించే సామర్థ్యం లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం మాకు అప్పగించి ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు నేడు స్కూల్ అభివృద్ధి పథకంలో ఈ స్కూల్ అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ స్కూళ్లను కనుక తక్షణమే యాజమాన్యం కేంద్ర ప్రభుత్వం స్కూల్ పై తీసుకున్న నిర్ణయం మార్చుకోవాలని కోరారు, స్కూల్ కోసం మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు సుబ్బరామిరెడ్డి రెడ్డితో మాట్లాడి ప్రస్తుత మంత్రివర్యులు నితిన్ గడ్కరీ కలిసి మాట్లాడి మళ్లీ స్కూల్ తెరుచుకునే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మల త్రినాధ రావు, శేషం శ్రీనివాస్, బిజెపి నాయకులు గోపిశెట్టి శంకర్, దూది వీరబాబు, జనసేన నాయకులు వేణుగోపాల్, స్కూల్ పూర్వ విద్యార్థి కలిమి రెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ మజ్దూర్ సంఘ్ 65వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా
# నావెల్ డాక్ యార్డు విజయనగర్ గేటు వద్ద ఘనంగా జెండా ఎగురవేత



విశాఖపట్నం : భారతీయ మజ్దూర్ సంఘ్ 65వ వ్యవస్థాపక దినోత్సవం సంద ర్భంగా నావెల్ డాక్ యార్డు విజయనగర్ గేటు వద్ద బిఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిఆర్ఎస్ సత్య రాయణ ఘనంగా బిఎంఎస్ జండాను ఎగురవేశారు.చ ఈ సందర్భంగా ఐఎన్‌సి మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్య దర్శి పి.విద్యాసాగర్ మాట్లా డుతూ కార్మిక సమస్యలపై ఎప్పుడు రాజీపడకుండా అలుపులేని పోరాటం సాగిస్తూనే ఉంటామని తెలియచేసారు. అదే విధంగా నౌకాదల సివిలియన్ కార్మికులు ప్రస్తుత కోవిడ్ పరిస్థితులవల్ల మెడికల్ ట్రీట్మెంట్ కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అలాగే కార్మికులందరికి ప్రైవేట్ ఆసుపత్రిలో కోవిడ్ సంబంధించిలని గౌవర్నమెంట్ ఇచ్చిన ఉత్తర్వులు అమలు జరపాలని ఈస్టర్న్ నావెల్ కమాండ్ ని కోరామని తెలియజేశారు. అలాగే కార్మిక సమస్యలపై ఏ స్థాయి పోరాటానికైనా వెనకడబోమని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక విధానాల పట్ల అలాగే పని గంటలు 8 నుంచి 12 చేసే నిర్ణయాలపట్ల తీసుకొనే నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. అలాగే రక్షణరంగ సంస్థలను కార్పొరేటైసేషన్ చేసే విషయంలో సమ్మెకు వెళ్లడం లో కూడా వెనకడబోమని వెంటనే అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని తెలిపారు. భారతదేశంలో పబ్లిక్ సెక్టార్ అత్యంత లభదాయకమైన రంగం అని ఈ కరోనా సమయంలో కూడా ఋజువు చేసింది. అటువంటి పబ్లిక్ సెక్టార్ ని నష్టాల్లో తప్పుగా చూపించి అమ్మకానికి పెట్టడం అనేది సరిఅయిన నిర్ణయం కాదని దానివల్ల దేశంలో ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దేముడు నాయుడు మరియు మిగతా కార్యవర్గ సభ్యులు సురేష్,రమణ, లక్షమన్, దామోదర్,రాజు, ప్రవీణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి అరకు నియోజకవర్గం సమస్యలు



అరకులోయ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి అరకు నియోజకవర్గం సమస్యలు తీసుకెళ్లినట్లు అరకు ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ అన్నారు.అరకు నియోజకవర్గంలో ఏడాది పాల నకు సంబంధించి ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ ప్రత్యేకంగా రూపొందించిన బుక్కును మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి ఆవిష్కరిం చారు. అనంతరం నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనను సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఇందులో ఐటిడిఏ లో నిధులు పెంచాలని, దేశ, విదేశాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన అరకును టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలని,అదేవిధంగా మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రం ప్రాంతంలో నేచురల్ హెల్త్ హీనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా ముఖ్యమంత్రి వద్ద ప్రస్త వించగా సిగ్నల్ ఇచ్చారని ఆయన అన్నారు. అరకులో వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో నిర్వహించిన మాదిరిగా ఇప్పుడు కూడా మినీ అసెంబ్లీ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీలో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించగా సుముఖత చూపినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అరకు ను జిల్లాగా ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో సాగునీరు సాగు నీరు అందుబాటులో ఉండేందుకు వీలుగా అరకులోయ మండలం పెదలబుడు,రణ జిల్లెడలో మినీ రిజర్వాయర్లు నిర్మించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.అనంతగిరి మండలం వాలసి పంచాయతీ బొడ్డపుట్ రెవెన్యూ రికార్డుల్లో లేక అభివృద్ధి కి దూరంగా ఉందని వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా చొరవ చూపాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన జిసిసి ని బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో సిబ్బంది ని నియమించి పూర్వవైభవం నెలకొల్పాలని ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఐటిడిఏ లో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.ఏజెన్సీలో కమ్యూనికేషన్ సేవలు పెంచేందుకు మండలానికి ఒక సెల్ టవర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,అలాగే హుకుంపేట మండలం ఉప్ప, రాపలో వాటర్ పాల్ అభివృద్ధి చేయాలని, సీఎం వద్ద ప్రస్తావించగా,తాము పెట్టిన ప్రతిపాధనలన్నిటికీ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ వివరించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వినయ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్‌సిటీవారు రూ.5,10,000/- విలువైన
# మారుతి ఎకొ యుటిలిటీ 7 సీటర్‌వ్యాన్ ను లొయోల ఓల్డ్ ఏజ్ హొమ్‌కి వితరణ



విశాఖపట్నం : దొండపర్తి వద్ద గల మారుతి షోరూం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటి వారు 5 లక్షల 10 వేల రూపాయల వ్యయముతో కూడిన మారుతి ఎకొ యుటిలిటీ 7 సీటర్ వ్యాన్ ను పెందుర్తి లో గల లొయోల ఓల్డ్ ఏజ్ హెూమ్ వారికి దొండపర్తి లోల మారుతి షోరూం వద్ద అందజేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు కెప్టెన్ ఆర్ ఎస్ కాళి ప్రసాద్ మాట్లాడుతూ, చికిత్స మరియు సంరక్షణ కోసం లయోలా ఓల్డ్ ఏజ్ హెూమ్ నుండి సమీప ఆసు పత్రుల కు రోగులను తీసు కెళ్లడానికి ఈ వ్యాన్ చాలా ఉపయోగ పడు తుందని అన్నారు. మారుతి ఎకొ యుటిలిటీ 7 సీటర్ వ్యాన్ ను మా యొుక్క ఓల్డ్ ఏజ్ హెూమ్ కి బహుకరించినందుకు రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటి విశాఖ పోర్ట్ సిటి ఛారిటబుల్ ట్రస్ట్ మరియు రోటరీ డిస్ట్రిక్ట్ 3020 వారికి వృద్ధాప్య గృహ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షుడు రోటేరియన్ ఇందిరా వడ్లమాని వడ్లమాని, క్లబ్ పూర్వ కార్యదర్శి రోటేరియన్ డి.వి.వర్మ, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి రోటేరియన్ జి రాంబాబు, రోటేరియన్ పి.వి.నరసింహం మరియు లయోలా వృద్ధాప్య గృహ నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ జోన్‌లో పకడ్బందీగా బందోబస్తు



భీమునిపట్నం : భీమిలి లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కంటోన్మెంట్ జోన్ ఏర్పాటు చేశారు. కంటో న్మెంట్ జోన్ లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరిని బయ టకు రానీయ కుండా తగు జాగ్రత్తలు తీసు కున్నారు. కంటైన్మెంట్ జోన్ లోకి ప్రవేశాన్ని నిషేదించి షాపులు తెరవకుండా అధి కారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎమర్జెన్సీ అవసరాలకు మాత్రమే ప్రజలు బయటకు రావాలని అనుమతి ఇచ్చారు. దాంతో ఆ ప్రాంతమంతా నిశ్శబ్ద వాతా వరణం నెలకొంది.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION** VIZAG ...ahead

స్వచ్ఛ ఆంధ్ర

| S. No | Tender Notice No. | No of Works | Value of Works (ECV) | Down Loading Starting Date | Down Loading Ending Date | Last Date of submission of Bid | Date of opening of Tenders | Conact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | MECHANICAL SECTION E-PROC.SH.T.N.NO.23/2020-21/ EE(Mech), Dt:20-07-2020 | 13 | Rs. 173.84 Lakhs | 21-07-2020 @ 04.00 PM | 28-07-2020 @ 04.00 PM | 28-07-2020 @ 05.00 PM | 28-07-2020 @ 05.30 PM | 70360 08375 |
| 2 | MECHANICAL SECTION E-PROC.T.N.NO.24/2020-21/ EE(Mech), Dt:21-07-2020 | 1 | Rs. 25.15 Lakhs | 22-07-2020 @ 04.00 PM | 05-08-2020 @ 04.00 PM | 05-08-2020 @ 05.00 PM | 05-08-2020 @ 05.30 PM | 70360 08375 |
| 3 | E-PROC.T.N.NO.19/2020-21/ EE-III(WS)/DB-III Dt:22-07-2020 Hiring Engaging of vehicle for EE-III(WS) | 1 No | Rs. 3.09 Lakhs | 23-07-2020 @ 02.00 PM | 31-07-2020 @ 03.00 PM | 31-07-2020 @ 04.00 PM | 31-07-2020 @ 04.01 PM | 99515 32876 |

స్వచ్ఛ విశాఖ

**Note:** For any other details required in respect of above Tender Notice please contact concerned phone number before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in **For Commissioner**

బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

# విజయభాను

## సంపాదకీయం

### పీవీ జీవితం.. యువతకు పాఠం!

నాయకుడనేవాడికి సింహానికి ఉండే శక్తి, నక్కకు ఉండే యుక్తి రెండూ ఉండాలని ఐరోపా చాణక్యుడు నికొలో మాకియవెలి (1469-1527) చెప్పాడు. ఈ శక్తియుక్తులు పుష్కలంగా ఉండటంతో పాటు అదనంగా అసాధారణ స్థాయిలో విద్వత్తు, పాండిత్యం, చాతుర్యం, భాషా నైపుణ్యం, వ్యక్తీకరణ సామర్థ్యం, తత్త్వజ్ఞానం వంటి అపార అద్భుత లక్షణాల కలబోత మన అపర చాణక్యుడు పీవీ నరసింహారావు. ఆ కర్మయోగి, మౌనముని శత జయంతి ఉత్సవాలు జరపాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం, కార్యాచరణలతో తెలుగు జాతి పరవశిస్తున్నది. పీవీ జీవితం నిస్సందేహంగా మనకు స్ఫూర్తిదాయకం, ఆదర్శప్రాయం. ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి జీవితసారాన్ని నాలుగు మాటల్లో చెప్పాలంటే, అవి: రాజనీతిజ్ఞత, స్థితప్రజ్ఞత, ప్రాప్తకాలజ్ఞత, విజ్ఞత.

రాజకీయాలను నడపడంలో, పాలనను నిర్వహించడంలో ఉన్న నేర్పు- రాజనీతిజ్ఞత, రాజకీయాలంటే దేశసేవ అని విశ్వసించిన సత్తెకాలపు తరంలో రాటుదేలి, పాలిటిక్స్ పరమావధి పవర్ మాత్రమే అని నమ్మిన తరంతో పయనించి, ఈ క్రమంలో సొంత సులక్షణాలు మంటకలిసిపోకుండా జాగ్రత్తపడిన నేత ఆయన. స్వాతంత్ర్య సమరం, నిజాం వ్యతిరేక తిరుగుబాటు, జై ఆంధ్రా ఉద్యమం, తెలంగాణ పోరాటాలు, మహాసముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో నిత్యం ఉండే ఆటుపోట్లు ఆయనను అప్రయత్నంగానే రాజనీతి దురంధరుడ్ని చేశాయి. సాహితీ సాంగత్యం, అధ్యయనాభిలాష, పుస్తక పఠనం మేధస్సుకు పదునుపెట్టి తనకంటూ ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి.

బహుభాషా సాహిత్యంతో, జర్నలిజంతో, న్యాయవాదంతో, ఆధ్యాత్మికతతో మమేకమై రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా అంచెలంచెలుగా ఎదిగి చివరకు అత్యున్నతమైన ప్రధానమంత్రి పీఠాన్ని అలంకరించిన తత్త్వవేత్త ఆయన. రాజకీయాలకు దాదాపు దూరమైన ఆయన జీవనసంధ్యలో మఠాధిపతిగా గడిపేద్దామనుకుంటున్న దశలో అనూహ్యంగా దేశాధిపతి అయ్యారు. దేశముదుర్లకు ఆలవాలమైన కాంగ్రెస్ పార్టీలో ఎలా మెలగాలో, ఎక్కడ తగ్గాలో తెలియబట్టి, అవమానాలు ఎదురైనా పరిణతితో మెలగబట్టి.. రాజీవ్‌గాంధీ హత్యానంతరం కాంగ్రెస్‌కు పీవీ గుర్తుకొచ్చారు. తిమ్మిని బమ్మిని చేసే, భజన స్తోత్రాలతో అధిష్ఠానాన్ని ఖుషీచేసే పలువురు ఉత్తరాది నేతలున్నా తెలుగు బిడ్డకు పిలుపువచ్చింది. ఆ అవకాశం వచ్చిందే తడవుగా.. దక్షిణాది నేతలు హస్తినలో చక్రం తిప్పలేరన్న అభిప్రాయం శుద్ధతప్పని నిరూపించారు. చక్రం తిప్పే అవకాశం వస్తే ఎంత బాగా తిప్పుతారో ప్రపంచానికి తన బహుముఖ ప్రజ్ఞా పాటవాలతో చాటారాయన.

దుఃఖాలు కలిగినప్పుడు కలత చెందకపోవడం, సుఖాల మీద ఆశలేకపోవడం, రాగం, భయం, క్రో ధం లేకపోవడం, బాహ్య ప్రయోజనాల పట్ల అపేక్ష లేకపోవడం, ఆత్మస్వరూపం పట్ల సంతృప్తి కలిగి ఉండ టం పీవీని భారత రాజకీయాల్లో సమున్నత నాయకుడిగా నిలబెట్టాయి. ఇవన్నీ సమ్మిళితమైన వ్యక్తిని స్థితప్రజ్ఞుడు అంటారు. ఈ పదం అతికినట్టు సరిపోయే అరుదైన భారతీయ రాజకీయ నాయకుడు పీవీ. విధేయుడని పిలిచి పగ్గాలిస్తే పదవి చేపట్టాక దేశ సేవే పరమావధి అంటూ ఏకు మేకయ్యాడని భావించారు. అప్పుడు ఉత్తరాది నేతలను వాడుకుని కాంగ్రెస్ నాయకత్వం వేసిన ఎత్తుగడలను పీవీ గాబరా పడకుండానే ఎదుర్కొన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం, తప్పయినా ఒప్పయినా, ఓపిగ్గా, ప్రశాంతంగా వ్యవహరించడం ఆయనకు అలవాటు. కేసుల మీద కేసులు ఎదుర్కోవాల్సి వచ్చినా మనోనిబ్బరం కోల్పోకుండా నిలబడి నిర్దోషిత్వం నిరూపించుకున్న వ్యక్తిత్వం ఆయనది.

సమయ సందర్భాలను బట్టి, ముందున్న సవాళ్లను బట్టి మెలగడమే ప్రాప్తకాలజ్ఞత. నిజానికి ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పీవీకి అంత అద్భుతమైన పేరు ప్రతిష్ఠలు రాలేదు. కానీ పీఎం పదవి వచ్చాక మైనారిటీ ప్రభుత్వాన్ని నిండు ఐదేండ్లు నిలబెట్టుకోడానికి ఆయన సమయానుకూలంగా తీసుకున్న నిర్ణయాలే కారణమంటారు. నెహ్రూ కుటుంబానికి చెందని తాను.. భజనపరులతో నిండిన కోటరీ మాటలు నమ్మి నిర్ణయాలు తీసుకునే అనుభవం లేని పార్టీ నాయకత్వాన్ని నిభాయించాల్సిన సంకట స్థితి. సాటి సీనియర్లు ఈర్ష్యాద్వేషాలతో, స్వప్రయోజన రాజకీయాలతో, సొంత అజెండాలతో ఉక్కిరిబిక్కిరి చేసినా.. ప్రతి సంక్షోభాన్నీ అవకాశంగా మలుచుకుని తెలివిగా వ్యవహరించారు

## నాకు కరోనా నెగెటివ్ అబద్ధం : అమితాబ్



ఇంటర్‌నెట్ డెస్క్: బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్, కుమారుడు అభిషేక్ బచ్చన్‌కు కొవిడ్-19 నెగెటివ్ వచ్చిందన్న వార్తలు అవాస్తవం. వారు ఇప్పటికీ ముంబయిలోని నానావతి ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. తమకు నెగెటివ్‌గా వస్తున్న వార్తలన్నీ అవాస్తవమని బిగ్‌బీ ఖండించారు. అమితాబ్‌కు నెగెటివ్ వచ్చిందని ఆంగ్ల వార్తా ఛానెళ్లు, వెబ్‌సైట్లలో గురువారం వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలోనూ ప్రచారమైంది. ఆస్పత్రిలో ఉన్న బిగ్‌బీకి ఈ విషయం తెలియడంతో వెంటనే ఆయన స్పందించారు.

నెగెటివ్ వార్తకు సంబంధించిన వీడియో పుటేజీని జతచేస్తూ ట్వీట్‌చేశారు. 'అవాస్తవం, అబద్ధం, సరికాదు' అని వ్యాఖ్య పెట్టారు. తనకు కొవిడ్-19 సోకిందని జులై 11న అమితాబ్ ప్రకటించారు. కుమారుడు అభిషేక్‌కూ కరోనా ఉందని తెలియడంతో వారిద్దరూ నానావతి ఆస్పత్రిలో చేరారు. ఆ తర్వాత పరీక్షలు చేయించుకోగా అభిషేక్ సతీమణి ఐశ్వర్యరాయ్, కుమార్తె ఆరాధ్యకు పాజిటివ్‌గా తేలింది.

మొదట ఇంట్లోనే ఏకాంతంలో ఉన్న ఆమె వారం రోజుల తర్వాత ఆస్పత్రిలో చేరారు. అయితే బిగ్‌బీ సతీమణి జయా బచ్చన్‌కు మాత్రం నెగెటివ్ రావడం గమనార్హం. తామంతా కోలుకోవాలని ప్రముఖులు, అభిమానులు సందేశాలు పంపించడంతో బిగ్ ధన్యవాదాలు తెలియజేసిన సంగతి తెలిసిందే.

## చైనాను పక్కకు నెట్టే సత్తా భారత్‌కే ఉంది!

*- గ్లోబల్ వాణిజ్య శక్తిగా ఎదిగే అవకాశాలు భారత్‌కే..*
*- చైనాపై ఆధారపడడం తగ్గించుకోవాలని ప్రపంచదేశాలకు సూచన*
*- అమెరికా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ సదస్సులో యూఎస్ విదేశాంగ మంత్రి*

దిల్లీ: చైనా ఏక ఛత్రాధిపత్యాన్ని పక్కకునెట్టి ప్రపంచ వాణిజ్యాన్ని ఆకర్షించే సత్తా భారత్‌కే ఉందని అమెరికా విదేశాంగమంత్రి మైక్ పాంపియో అభిప్రాయపడ్డారు. విదేశీ పెట్టుబడులకు అనుకూలంగా భారత్ తన మార్కెట్‌ను మరింత విస్తృతం చేయాలని సూచించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో భారీఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు, వాణిజ్యం చేసేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. అమెరికా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ సదస్సులో పాంపియో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సదస్సులో ఆయన ప్రసంగించారు. అమెరికా సహా ప్రపంచదేశాల నమ్మకాన్ని సంపాదించిన భారత్.. చైనాను పక్కకునెట్టి గ్లోబల్ వాణిజ్య శక్తిగా ఎదగగలదని విశ్వాసం వ్యక్తంచేశారు. ఫలితంగా ప్రపంచ దేశాలు చైనా కంపెనీలపై ఆధారపడడం తగ్గుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా టెలీకమ్యూనికేషన్, వైద్య సామగ్రి సహా పలురంగాల్లో ప్రపంచదేశాల అవసరాలను తీర్చే సామర్థ్యం భారత్‌కు ఉందన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీ నుంచి సవాళ్లు ఎదురవుతున్న వేళ.. భారత్, అమెరికా లాంటి ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పాంపియో అభిప్రాయపడ్డారు.

అంతకుముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ సదస్సులో ప్రసంగించారు. భారత్‌లోని ఆరోగ్య సంరక్షణ, మౌలిక, రక్షణ, ఇంధన, వ్యవసాయ, బీమా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా కంపెనీలను ప్రధాని మోదీ ఆహ్వానించారు.

## కరోనా రోగులు ఆరోగ్యశ్రీ కార్డు తీసుకెళ్లాలి

నెల్లూరు : కరోనా పాజిటివ్ వచ్చిన రోగులు తప్పనిసరిగా ఆరోగ్యశ్రీ కార్డుతో పాటు రేషన్ కార్డు తీసుకుని నెట్‌వర్క్ ఆస్పత్రులకు వెళ్లాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డులేకపోతే ఆధార్‌కార్డు ఆధారంగా సీఎంసీఓ లెటర్‌ను తీసుకెళ్లాలని తెలిపారు. అప్పుడు మాత్రమే ఉచితంగా ఆరోగ్యశ్రీ సేవలందుతాయన్నారు. కరోనా రోగులను తరలించేటప్పుడు 104, 108 సిబ్బంది తమతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని రావాలని రోగులకు చెప్పాలని కోరారు. ఈ విషయం తెలియక అనేక మంది రోగులు ఆస్పత్రులకు వచ్చిన తర్వాత ఇబ్బంది పడుతున్నారన్నారు.



ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేసేందుకు ప్రభుత్వం ప్యాకేజీలు ఇప్పటికే ప్రకటించిందని గుర్తుచేశారు.

## 2021లోనే కరోనా వ్యాక్సిన్ : డబ్ల్యూహెచ్ఓ




జెనీవా: కరోనా వైరస్‌ను నియంత్రించడానికి వ్యాక్సిన్లను అభివృద్ధిచేయడంలో పరిశోధకులు మంచి పురోగతి సాధిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఎమర్జెన్సీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మైక్ రయాన్ అన్నారు. అయితే వ్యాక్సిన్లు వచ్చేడాది ఆరంభంలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వ్యాక్సిన్ పంపిణీలో అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రోజువారీ కొత్త కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే అనేక టీకాలు క్లీనికల్ ట్రయల్స్‌లోని మూడో దశకు చేరుకున్నాయని తెలిపారు. కాగా, రోగ నిరోధక శక్తిని ప్రేరేపించడం, భద్రత విషయంలో ఇప్పటివరరకూ ప్రతికూల ఫలితాలు రాలేదన్నారు. వాస్తవదృష్టితో చూస్తే 2021 ప్రథమార్థంలో గానీ టీకా మనకు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు. అప్పటివరకు కరోనా వ్యాప్తిని నిరోధించేందుకు అన్నిదేశాలు కృషి చేయాలని వెల్లడించారు. కరోనా వైరస్ సామాజిక వ్యాప్తి అదుపులోకి వచ్చేవరకు పాఠశాలు తిరిగి తెరవడంపై ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

## కవి సమయం

### 'దళారీల లోకం'

భూమికి శాపమా!
పేదల పాపమా!
దళారీల లోకంలో
రోజు-రోజుకి భూమి రేట్లు
పెంచుకుపోతుంటే;
సామాన్యుడు చెట్టు నీడకై పోతుంటే;
దళారీల ఆట ప్రభుత్వం కట్టించకపోతుంటే ...॥భూమి॥
తన ఒంటిమీద వెంట్రుకలను
తానే లెక్కించనోడు
భూమి రేటును ఎలా లెక్కించగలడు.
రియల్ ఎస్టేట్ అంటూ మీసాలు నుల్పినోడు
లాభాలార్జనతో మానవత్వం మర్చినోడు
తాంభూలమంటూ ఎవడి మేత వాడికేసి
నోర్లు మూయించినోడు
పేదోలపై ఫెనుభారము మోపినోడు... ॥భూమి॥
రాత్రి చూసేకా... ఉదయానికి
జనాభా పెరిగిపోతుంటే;
పుట్టె ప్రతీ మనిషి గూడు కోసం
మూడు మూరలు భూమిని ఆశిస్తుంటే;
పిట్ట గదుల రూపములో ఇల్లు నిర్మించుకుపోతుంటే;
ఆ, అదును-పదును చూసుకొని
లాభార్జన మూలమని
మానవత్వమన్నది మరచి
ఇది పాపం- ఇది పుణ్యం యోచల లేకుండా!
రియల్ ఎస్టేట్‌లు రాజ్యం ఏలుతుంటే; ...॥భూమికి॥

రచయిత
యల్.సిద్ధు

## పంచాంగం


మాసం : శ్రావణ ; తిథి : చవితి సా.4.39; పుబ్బ సా.6.50; రా.వ.1.35ల 3.05. | శుక్రవారం 24-07 -2020

**మేషం** : ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. **మిధునం** : చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్ల స్వీకరిస్తారు. **కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. **సింహం** : మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. **కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అనుకూలిస్తాయి. **తుల** : దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. **వృశ్చికం** : విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. **మకరం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **కుంభం** : కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. **మీనం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరిణామాలు ఎదుర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

## కాలభైరవుడు అలా ఆవిర్భవించాడు

కాశీ వెళితే అక్కడ తప్పనిసరిగా కన్పించే విగ్రహం భైరవుడు. భయాన్ని కలిగించేలా ఆయన రూపం వుంటుంది. కాశీ క్షేత్రపాలకుడిగానే కాకుండా అనేక క్షేత్రాల్లో ఆయన క్షేత్ర పాలకుడిగా కనిపిస్తుంటాడు. అసితాంగ భైరవుడు .. రురు భైరవుడు .. చండ భైరవుడు .. క్రోధ భైరవుడు .. ఉన్మత్త భైరవుడు .. కపాల భైరవుడు .. భీషణ భైరవుడు .. సంహార భైరవుడు .. అనే ఎనిమిది నామాలతో ... వివిధ ముద్రలతో భైరవుడు దర్శనమిస్తూ వుంటాడు.

భైరవ అనే పేరే ఆయనలోని అపారమైన శక్తిని ఆవిష్కరిస్తున్నట్టుగా వుంటుంది. ఎదుట నిలిచినది ఎలాంటి శక్తి అయినా ఆయన ధాటిని తట్టుకుని నిలబడటం కష్టమనిపిస్తుంది. ఆయా క్షేత్రాలకి భైరవుడు పాలకుడని తెలిసినప్పుడు ... శునకాన్ని వాహనంగా కలిగిన ఆయన రూపాన్ని చూసినప్పుడు ఆయన గురించి తెలుసుకోవాలనే ఆసక్తి కలగకపోదు. వీరభద్రుడిలా భైరవుడు కూడా శివుడు నుంచి ఆవిర్భ



వించినవాడే. తనని అవమానపరచడమే కాకుండా, తనకి సతీదేవిని దూరం చేసిన దక్షుడిపై శివుడు ఉగ్రుడవుతాడు. వీరభద్రుడిని సృష్టించి దక్షుడి శిరస్సును ఖండింపజేస్తాడు. అలాగే తన విషయంలో అవమానకరంగా వ్యవహరించిన బ్రహ్మదేవుడిపై కూడా శివుడు ఆగ్రహా వేశాలను వ్యక్తం చేస్తాడు. ఆ సమయంలోనే 'భైరవుడు'ని సృష్టించి బ్రహ్మదేవుడి తలను ఖండించమని ఆదేశిస్తాడు. మహా పరాక్రమవంతుడైన భైరవుడు క్షణమైనా ఆలస్యం చేయకుండా బ్రహ్మదేవుడికి గల అయిదు శిరస్సుల్లో, ఏ శిరస్సు అయితే శివుడిని అవమానపరుస్తూ మాట్లాడిందో ఆ శిరస్సును ఖండించి వేస్తాడు. ఆ తరువాత బ్రహ్మహత్యాపాతకం నుంచి బయటపడటానికి తాను ఏం చేయాలో చెప్పమని భైరవుడు అడుగుతాడు. ఖండించినటు వంటి బ్రహ్మదేవుడి యొక్క కపాలంతో అనేక ప్రాంతాలను దర్శిస్తూ ఉండమనీ, ఎక్కడైతే ఆ కపాలం పడుతుందో, అక్కడితో ఆయన పాపం ప్రక్షాళన అవుతుందని శివుడు

## సంకీర్తన

చెబుతాడు. భైరవుడి చేతిలోని బ్రహ్మదేవుడి కపాలం కిందపడిన ప్రదేశమే నేడు 'బ్రహ్మ కపాలం' గా పిలవబడుతోంది. ఆ తరువాత శివాజ్ఞ ప్రకారం కాశీ క్షేత్రానికి చేరుకున్న భైరవుడు అక్కడ క్షేత్రపాలకుడిగా ఉండిపోతాడు. ఆ తరువాత అనేక శైవక్షేత్రాల్లో ఆయన మూర్తిని క్షేత్రపాలక శిలగా ప్రతిష్ఠించారు. ఆ క్షేత్రాల్లో భైరవుడు కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించబడుతూ వుంటాడు. ఈ స్వామిని ఆరాధించడం వలన దుష్ట శక్తుల నుంచి రక్షణ లభిస్తుందనీ, పాడిపంటలు వృద్ధి చెందుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటిస్తుంటారు.

# కాట్రేనికోన లో జోరుగా ఇసుక రవాణా ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు

కాట్రేనికోన : కాట్రేనికోనమండలం లో సముద్ర తీర ప్రాంతంలో అక్రమంగా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఇప్పటికే పెద్ద పెద్ద గోతులు మరియు చెరువులగా తలపిస్తున్నాయి. కొన్నిచోట్ల అయితే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. కాట్రేనికోన మండలం నీళ్ళరేవు నుండి కందికుప్ప తువ్వ ఇసుక రవాణా జరుగుతోంది అన్న సమాచారంతో కాట్రేనికోన ఎస్సై సంపత్ కుమార్ స్పందించి ఇసుకతోవెలుతున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకుని కాట్రేనికోన పోలీస్టేషన్ కు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో దొంగ చాటుగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# కోవిడ్-19 సేవలందిస్తున్న డాక్టర్ కృష్ణనాయక్ కి

## ప్రియతమనేత డాక్టర్ సాకే శైలజానాథ్ సూచన మేరకు విశాఖలో కాంగ్రెస్ సన్మానం



విశాఖపట్నం : ప్రజల ప్రాణాలను కాపాడు తున్న వైద్యులు.. ఈ యుగంలో దేవుళ్ళతో సమానం. వారి సేవలు ఈ సమాజం మరిచి పోదు. కోవిడ్-19 కరోనా వైరస్ తో బాధపడుతూ వేలాది మంది దిక్కుతోచని పరిస్థితిలో ఉంటే వారిని అక్కున చేర్చుకుని ప్రాణాలు పణంగా పెట్టి సేవలందిస్తున్న వైద్యులందరికీ ఈ సమాజం రుణపడి ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి.ఏ నారాయణరావు మరియు యంగ్ సైంటిస్ట్ డాక్టర్ డి జై భారత్ తెలిపారు.. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ గారి ఆదేశాల మేరకువిశాఖలో కోవిద్ 19 సేవలో పాల్గొన్న డాక్టర్ కృష్ణ నాయక్ నీ గురువారం శాలువాతో సత్కరించి గౌతమ్ బుద్ధ విగ్రహాన్ని ప్రజల గుర్తుగా ఇవ్వడం జరిగింది. ఈ విపత్కర పరిస్థితుల్లో డాక్టర్ లే కాక పోలీసులు పారిశుద్ధ్య సిబ్బంది ఇతర పారామెడికల్ సిబ్బంది వీరందరూ కూడా ప్రాణాలకు తెగించి ప్రజలకు సహాయం చేస్తున్నారని వీరందరికీ కూడా కాంగ్రెస్ పార్టీ అభినందన తెలుపుతుందని తెలియజేశారు. ప్రజలను రక్షించే క్రమంలో ఎంతో మంది డాక్టర్లు కూడా మరణించడం కలచివేసిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్లుకి కూడా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ..విజ్ఞప్తి చేశారుసన్మానం తర్వాత కరోనా పట్లప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన ఆవశ్యకత డాక్టర్ కృష్ణనాయక్ గారుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఇన్చార్జ్ కోవిద్ 19 గుత్తుల శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావు, డాక్టర్ వెస్లీ, వి.శ్యామ్‌సుందర నాయడు, లేపాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మపాలెం ప్రజలకు కరోనాపై అవగాహన కల్పించాలి

## జనసేన పార్టీ ఆధ్వర్యంలోకార్యదర్శికి వినతి

పరవాడ : కోవిడ్ -19 దేశంలోనే తీవ్ర స్థాయిలో వ్యాప్తి చెందుతున్న తరుణంలో కరోనా వైరస్ కోసం ముత్యాలమ్మ గ్రామ పంచాయితీ ప్రజలకు మరింత బాధ్యతతో కూడిన అవగాహన కల్పించాలని మరియు సముద్ర ప్రాంతం కావడం వలన సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున వారిని కట్టడి చెయ్యాలని మరియు నేటి వరకు సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలు ఎలా ఉన్నారో భవిష్యత్తులో కూడా ఇలాగే సంపూర్ణ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ప్రజలు ఉండాలని ముత్యాలమ్మ గ్రామపంచాయితీ సచివాలయంలో కార్యదర్శికి గురువారము జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేనపార్టి అనకాపల్లి పార్లమెంటరీ వర్కింగ్ కమిటి సభ్యులు అర్జిల్లి అప్పలరాజు మరియు జనసైనికులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.అరుణ, దుర్గారావు, సిహెచ్.ముత్యాలు, శివాజీ, బి. ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరు కల్లా నాడు నేడు పనులు పూర్తి చేయాలి

కొయ్యూరు : ఈ నెలాఖరు కల్లా నాడు నేడు పనులు పూర్తి చేయాలని ఆర్‌జెడి నాగేశ్వరరావు, ఎస్‌ఎస్‌ఎ పిఒ మల్లికార్జునరెడ్డి సూచించారు. బుధవారం కొయ్యూరు మండలం డౌనూరు ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను వారు పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 31లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.ప్రభుదాస్, డబ్ల్యూహెచ్ఒ టి.మల్లేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గిరి గ్రామాల్లో కరోనా గురించి అవగాహన కల్పిస్తున్న టీడీపీ నేత దొన్ను దొర



అరకులోయ : విశాఖ మన్యం అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలం గుమ్మ పంచాయతి కరివేసు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజి ఎంపీటీసీ నాయకులు పాడి సోములు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆయన పరామర్శ భాగంగా మండలంలో పలు మారు మూల గిరిజన గ్రామాల్లో కరోనా వైరస్ గురించి అరుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేత సివేరి.దొన్నుదొర పలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే కరోనా మహమ్మారి గురించి వివరించి పలు జాగ్రత్తలు పాటించి ప్రతి ఒక్కరూ బయటికి వెళ్ళిన సమయంలో మాస్కులు ధరించి వెళ్లాలని, శానిటైజార్ లు వాడాలని, చెప్పారు. అత్యవసర పనులుంటేనే కానీ బయటకి వెళ్లారాదని అన్నారు. ఎక్కువగా ఇంట్లోనే వుండేట్టు చూసుకోవాలని అన్నారు. ఎందుకంటే విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో రోజు,రోజూకు కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తూ ఎక్కువగా కేసులు పెరుగుతున్నాయి.

కాబట్టి ప్రతి ఒక్కరూ భౌతిక దూరంగా చాల జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల మార్కెట్ విలువలను ప్రభుత్వం కనీసం పది శాతం తగ్గించాలని డిమాండ్

## - రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె.వి.వి.వి.సత్యనారాయణ



విశాఖపట్నం : ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ప్రభుత్వం మార్కెట్ విలువలను పెంచుకుంటూ పోవడం వల్ల ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం ఏర్పడుతుందని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణ విమర్శించారు. ప్రభుత్వం వెంటనే భూముల మార్కెట్ విలువ పట్టణాలలో 10 శాతం, గ్రామీణ ప్రాంతాలలో 20 శాతం మేర తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మార్కెట్ రేటు తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రజలకు కు ఆర్థికంగా మేలు చేకూరుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆగిపోయిన నిర్మాణాలు తొందరగా పూర్తి చేయుటకు మరియు క్రొత్త నిర్మాణాలు కొనసాగించుటకు, ఇది ఎంతో తోడ్పడుతుందని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటికే నిర్మాణ రంగం కుదేలు అయి పోవడం వల్ల, రోజు వారి కార్మికులు రోడ్డు మీద పడి తమ జీవన విధానాన్ని సాగతీసుకోలేక, అప్పులు చేసుకుంటూ, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రేట్లు తగ్గించడం వల్ల రాష్ట్రంలో నిర్మాణ రంగానికి అనుబంధంగా ఉన్నటువంటి ట్రాన్స్పోర్ట్, ఐరన్, స్టీలు, సిమెంటు, ఇటుక, ఇసుక రంగాలలో చలనం వచ్చి రాష్ట్రానికి ఆర్థికంగా అభివృద్ధి చేకూరుతుందని ఆయన ప్రభుత్వానికి సూచించారు.నిర్మాణ రంగ కార్మికులు తిండిలేక దీనావస్థలో ఉండి, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పనికి ఆహార పథకం కి వెళ్లి తమ జీవన విధానాన్ని సాగించు కుంటున్నారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువ తగ్గించడం వల్ల ప్రజలందరూ కూడా ఇళ్ల స్థలాలు కొనుక్కోవడానికి మొగ్గు చూపుతారని దానివల్లరిజిస్ట్రేషన్ ఆదాయం తొమ్మిది శాతం రాబడి విపరీతంగా పెరుగుతుందని ఆయన తెలిపారు. మధ్య మరియు సామాన్య ప్రజానీకానికి భూముల రేట్లు అందుబాటులో ఉంటాయని, అదే మార్కెట్ విలువలు పెంచుకుంటూ పోతే భూములకు రెక్కలు వచ్చి ప్రజల కొనడానికి అందుబాటులో ఉండవని ఆయన తెలిపారు. దేశంలో ఉన్న పారి శ్రామిక వేత్తలు కూడా ఇక్కడ నిర్మాణరంగంలో పెట్టు బడులు పెట్టడానికి ముందుకు వస్తారని, దానివల్ల ఆంధ్రప్రదేశ్లో ఉన్న నిరుద్యోగులు అందరికీ కూడా ఉపాధి కల్పనకు ఒక మంచి అవకాశంగా ఏర్పడుతుందని తెలిపారు.భూముల మార్కెట్ విలువ తగ్గించడం వల్ల సిమెంటు మరియు స్టీల్ రేట్లు కూడా వినియోగం పెరిగి వాటి మార్కెట్ రేట్లు లు కొంత తగ్గుదలకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు.భూముల మార్కెట్ విలువ తగ్గించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగడమే కాకుండా ప్రజలకు మేలు చేసే కార్యక్రమం అని ఆయన తెలిపారు.

# పొలంబాట కార్యక్రమానికి ప్రోత్సహించిన ఏపీ సీఎం జగన్



అరకులోయ: తాడేపల్లి గూడెంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన సందర్భంగా రాష్ట్ర వైయస్సార్ సీపీ యువజన రాష్ట్ర కార్యదర్శి చెట్టి.వినయ్ పొలంబాట గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వివరించడంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి, గిరిజన ప్రాంతాల్లో గిరిజన రైతులకు అన్ని విధాలుగా సహరిస్తామని, రైతు లకు అన్ని విధాలుగా ఆదుకుంటామాని అని అన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారని అన్నారు.

# జిల్లా కలెక్టర్లు మరియు వివిధ ఆసుపత్రుల సూపరిటెండెంట్ లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్



కాకినాడ : గురువారం విజయవాడ నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.యస్. జోహార్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లు మరియు వివిధ ఆసుపత్రుల సూపరిటెండెంట్ లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఉన్న కొవిడ్ ఆసుపత్రులలో ప్రజలకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, ఆక్సిజన్ మరియు వెంటిలేటర్స్ వినియోగం, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది,శానిటేషన్ ఇతర సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సెక్రటరీ కె ఎస్ జోహార్ రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్లు కీర్తి చేకూరి (డి), జి రాజకుమారి (డబ్ల్యు)లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కోవిడ్ ఆసుపత్రుల సక్రమ నిర్వహణకు అన్ని పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో పల్మనాలజిస్ట్ లు , ఎనస్థీషియాడాక్టర్లు,జనరల్ ఫిజిషియన్స్, ఎంబిబిఎస్ డాక్టర్లు,పారామెడికల్ సిబ్బంది తోపాటు వెంటిలేటర్ల అవసరత ఉందని వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సెక్రెటరీ కె ఎస్ జోహార్ రెడ్డికి కలెక్టర్ వివరించారు.ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం రాఘవేంద్ర రావు, జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. మణిరత్న కిషోర్, జి ఎస్ ఎల్, రాజానగరం,డి సి హెచ్ రాజమహేంద్రవరం, కిమ్స్ అమలాపురం, హోప్ ఇంటర్నేషనల్ హాస్పిటల్ కాకినాడ, బొల్లినేని హాస్పిటల్ రాజమహేంద్రవరం లకు సంబంధించిన సూపరిండెంట్ లు పాల్గొన్నారు.

# హెూమ్ ఐసోలేషన్ లో పెందుర్తి ఎమ్మెల్యే అధీప్



పరవాడ : కరోనా మహమ్మారి రోజు రోజుకీ విస్తరిస్తున్న నేపథ్యంలో స్థానిక పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్య క్రమాలు, పర్యటన కార్య క్రమాల్లో పాల్గొనటం వలన ఎక్కువ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొంటున్నారని దీనివలన కరోనా ప్రబలేం దుకు అవకాశాలు ఎక్కువుగా ఉన్నందున ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పది రోజుల పాటు హెూమ్ ఐసోలేషన్ లో ఉంటానని అయన తెలిపారు. అయినప్పటికీ నియోజకవర్గ పరిధిలో గల ప్రజలకు, కార్యకర్తలు, నాయకులకు, అధికారు లకు నిత్యం ఫోనులో అందుబాటులో ఉంటా రని ఎమ్మెల్యే అధీప్‌రాజ్ తెలిపారు.

# అర్హులందరికీ కౌలు పట్టాలు మంజూరు



దేవరాపల్లి : అర్హులైన కౌలు రైతుల అందరికీ ప్రభుత్వం కౌలు పంట హక్కు పత్రం మంజూరు చేస్తామని మండల వ్యవసాయ అధికారి ఎం. వాసుదేవరావు అన్నారు. గురువారం ఎమ్. అలమండ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో కౌలు రైతు గుర్తింపు గ్రామసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కౌలు రైతు మంజూరు పత్రం ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చని అలాగే ప్రభుత్వం అందజేసిన రాయితీలు వర్తిస్తాయని అందువల్ల అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కౌలు మంజూరు పత్రానికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్, రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈ నెల 29 నుండి వనదుర్గమ్మవారి మహెూత్సవాలు

## - వనదుర్గమ్మవారి మహెూత్సవాలు ది.29-07-2020 నుండి 03-08-2020 వరకు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ వనదుర్గమ్మ అమ్మవారి మహెూత్సవములు ది.29.07.2020 నుండి 03.08.2020 వరకు (6 రోజులు) పాటు పరిమిత సిబ్బందితో అత్యంత వైభవంగా నిర్వహించుటకు గానూ వైదిక కమిటీ వారు నిర్ణయించడమైనది. కావున భక్తులు తెలియజేయునది ఏమనగా ది.31.07.2020వ తేదీ శుక్రవారం నిర్వహించే చండీహెూమం మరియు ది.03.08.2020వ తేదిన సోమవారం నిర్వహించు ప్రత్యంగిర హెూమం భక్తులచే కాకుండా కేవలం పరోక్షంగా మాత్రమే నిర్వహించబడును. కరోనా వైరస్ తూ.గో.జిల్లాలో అధికముగా ఉన్న దృష్ట్యా దేవాదాయ శాఖ కమీషనర్ వారు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి "శ్రీ వనదుర్గమ్మ అమ్మవారి మహెూత్సవములు" పరిమిత సిబ్బందితో మాత్రమే శాస్త్రోక్తంగా నిర్వహించుటకు గాను నిర్ణయించడమైనది.

కావున ప్రజాశ్రేయస్సు దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి అందరూ సహకరించవల సిందిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కోరడమైనది.

# పంచాయతీ కార్యాలయల్లో సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నాలు



అనంతగిరి : అనంతగిరి మండలం పరిధిలో అనంతగిరి. టోకురు. గుమ్మ. లంగుపర్తి. వెంగడ. పైనంపాడు. కాశీపట్నం పంచాయతీ కేంద్రాల్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసనగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని పని గంటల పెంపు ఉపసంహరించుకోవాలని వలస కార్మికుల ప్రత్యేక ఉపాధి పథకాన్ని రాష్ట్రంలో కూడ అమలు చేయాలని మనిషికి నెలకు 10 కిలోల బియ్యం ఇవ్వాలని అందరికీ ఉచితంగా ఆరోగ్య సేవలు కల్పించాలని పంచాయతీ సచివాలయ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి డి. గంగరాజు. గిరిజన సంఘం నాయకులు జన్ని సుబ్బారావు, నందుల చిన్న గంగులు కార్మికులు పాల్గొన్నారు.

# అన్నవరం ఎస్సైగా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ



అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం అన్నవరం ఎస్సైగా రవికుమార్ గురువారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ప్రత్తిపాడు ఎస్సై గా పనిచేశారు. అన్నవరం ఎస్సై గా పనిచేసిన రావూరి మురళీ మోహన్‌ను విఆర్ కి పంపారు.

# దేవరాపల్లిలో మరో మూడు పాజిటివ్ కేసులు

దేవరాపల్లి : మండల కేంద్రానికి కరోనా తాకిడి మొదలైంది. ఆదివారం రెండు పాజిటివ్ కేసులు నమోదు కాగా తాజాగా గురువారం మరో మూడు పాజిటివ్ కేసులు నమోదైనట్లు స్థానిక వైద్యాధికారి ఎస్. లలితా తెలిపారు.దేవరాపల్లిలో ఇది వరకే కేసులు నమోదైన గొల్లపేట, గాలివీధికి చెందిన 60 ఏళ్ళు దాటిన 23 మంది వృద్దులకు పి హెచ్ సి ఆవరణంలో రాపిట్ టెస్టులు నిర్వహించారు. వీరితో పాటు ఇద్దరు వైద్య సిబ్బందికి ఈ పరీక్షలు జరపగా నెగిటివ్ వచ్చింది. గొల్లపేటకి చెందిన 60 ఏళ్ళు మహిళకు, గాంధీ వీధికి చెందిన 65 ఏళ్ళు వృద్దుడికి,బీరక వీధికి చెందిన 35 ఏళ్ల యువకుడికి పాజిటివ్ నిర్ధారణ అయ్యింది.బీరక వీధి కి చెందిన 35 ఏళ్ల యువకుడు వేపగుంట సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నాడని ఉద్యోగరీత్యా నిత్యం రాకపోకలు దేవరాపల్లి నుంచే కొనసాగించాడని తెలిపారు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. అలాగే వృద్ధుల ఇరువురును అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కు నిర్ధారణ పరీక్షల నిమిత్తం వారిని పంపనున్నట్లు ఆమె తెలిపారు. దీనితో ఆయా ప్రాంతాలను కంటోన్మెంట్ జోన్లగా ప్రకటించినట్లు ఎంపీడీఓ సిహెచ్.సుబ్బలక్ష్మి తెలిపారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు బ్లీచింగ్ చల్లి, శానిటేషన్ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ డి.అరుణ్ చంద్, ఎస్ఐ పి.నరసింహ మూర్తి, పంచాయతీ కార్యదర్శి లింగన్న పర్యవేక్షణ చేశారు.



# కరోనా అంటే భయం వద్దు

విజయనగరం : విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేస్తూ, కరోనా బారినపడి, జయించి, తిరిగి విధులకు హాజరైన పార్వతీపురం సిఐ ఎ.దాశరధి, ఎస్ఈబి ఇన్స్ పెక్టరు జై భీమ్, కంట్రోల్ రూం హెచ్‌సి వై. రాజకుమారి, పార్వతీపురం హెచ్‌సి ఎన్. వాసుదేవరావు, కానిస్టేబుళ్ళు హరి ప్రసాద్, షేక్ హబీబ్, ఎఆర్ కానిస్టేబుళ్లు బంగారు నాయుడు, ఎ. దుర్గాప్రసాద్‌లకు విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ ఎల్.కే.వి. రంగారావు పోలీసుశాఖ తరుపున అండగా ఉంటామని గురువారం భరోసా కల్పించారు. కరోనాను జయించిన పోలీసు అధికారులు, సిబ్బందిని విశాఖ రేంజ్ డిఐజి అభినందించి, వారికి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి. రంగారావు మాట్లాడుతూ - సమాజ రక్షణ, ప్రజల రక్షణకు ముందు వరుసలో నిలబడి, విధులు నిర్వహిస్తూ, కరోనా బారినపడి పోలీసులకు, వారి కుటుంబాలకు రాష్ట్ర డిజిపి శ్రీ గౌతం సవాంగ్, ఐపిఎస్ గారు ప్రత్యేకశ్రద్ధ కనబర్చి, పోలీసు సిబ్బంది ఆరోగ్యం, వారి క్షేమ, సమాచారాలు గురించి ప్రతీ రోజూ ఆరా తీస్తుండేవారన్నారు. తాను కూడా రేంజ్ పరిధిలో ఒక సిఐను నియమించి, రేంజ్‌లో కరోనా బారిన పడిన అధికారులు, సిబ్బంది ఆరోగ్య విషయాలు గురించి తెలుసుకొని, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ జిల్లాలోను సంక్షేమాధికారులను నియమించి, పోలీసు సిబ్బంది ఆరోగ్యం, వారి కుటుంబాల అవసరాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంరాష్ట్ర డిజిపి గారి చొరవ వలనే జరిగిందన్నారు. కరోనా నుండి బయటపడేందుకు మానసిక స్థైర్యాన్ని మించిన మందు లేదని, ఎవ్వరూ అధైర్య పడవద్దని, అందరికి అండగా నిలుస్తామని విశాఖ డిఐజి భరోసా కల్పించారు. కరోనా అంటే భయం వద్దని, అప్రమత్తతో తీసుకొనే ముందు జాగ్రత్తలే రక్షగా నిలుస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ భౌతిక దూరం పాటించడం, చేతులను సబ్బు లేదా శానిటైజరుతో శుభ్రం చేసు కోవడం, మాస్క్ ధరించడం తప్పనిసరిగా చేయాలన్నారు.కరోనా నియంత్రించేందుకు జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం, సిబ్బంది ఇబ్బంది పడకుండా ఉండేందుకు చెక్ పోస్టుల్లో హాట్ వాటర్, భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు.




# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.50,000/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తెనాలి కి చెందిన పసుపులేటి. వెంకటేశ్వరరావు, భార్య పార్వతమ్మ రూ.50,000/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కి అందజేసి ప్రతీ సంవత్సరం మే 3వ తేదీన అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా పిఆర్వో కొండలరావు వారిని అభినందించారు.

# కిసాన్ క్రెడిట్ కార్డులపై అవగాహన

గొలుగొండ : మండలంలోని జోగుంపేట రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ అధికారి మధుసూధనరావు ఆధ్వర్యంలో కౌలురైతుల గుర్తింపునకు, పంట రుణం కిసాన్ క్రెడిట్ కార్డులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ఏఒ మాట్లాడుతూ సాగుదారుని దృవీకరణ పత్రాలు (సిసిఆర్‌సి కార్డుల)ను సంబంధిత విఆర్ఒ రెవెన్యూశాఖ ద్వారా పొందాలని తెలియజేశారు. అనంతరం గొలుగొండ స్టేట్‌బ్యాంక్ మేనేజర్ బి.ధశరధ హాజరై రైతులు పంట రుణం పొందుటకు రైతులు సకాలంలో చెల్లించినట్లు అయితే వారికి బ్యాంక్ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్, ఫిషరీస్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

# కొత్తపెంటలో వనం - మనం కార్యక్రమం



కొత్తపెంట గ్రామంలో గురువారం జగనన్న పచ్చతోరణం . 71వ వనమోహెూత్సవ కార్యక్రమం చేపట్టారు. స్థానిక సచివాలయం కార్యాలయం చుట్టూ పక్కల, గ్రామ రోడ్డు కు ఇరువైపులా వేప, రావి తదితర మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు ఐటీ పురోభివృద్ధి..మరోవైపు పారిశ్రామిక ప్రగతి.. ఇంకోవైపు పర్యాటక అభివృద్ధి..ఇలా అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. విశాఖ వాతావరణ సమతుల్యతపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు.రహదారికి ఇరువైపులా వనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నీలిమా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : వనం - మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని ములకలపల్లి పి ఏ సి ఎస్ అధ్యక్షులు రొంగలి శంకరరావు అన్నారు. మండలంలోని

# ఘనంగా టీడీపీ పెందుర్తి ఇంఛార్జి బండారు జన్మదిన వేడుకలు

పరవాడ : పెందుర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టి ఇంచార్జి బండారు అప్పల నాయుడు జన్మదిన వేడుకలు గురువారము అయన స్వగ్రహమైన వెన్నల పాలెంలో ఘనంగా జరిగాయి. ముందుగా కేక్ కట్ చేసి నాయకులుకు కార్యకర్తలుకు పంచి పెట్టారు. అనంతరము అయనకు మాజీ జడ్పిటిసి సభ్యులు పైలజగన్నాధరావు, మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, మాజీ అనకాపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, 79వ వార్డు టిడిపి కార్పోరేటర్ అభ్యర్ధి రౌతు శ్రీనువాసురావు, గొర్లికనకారావు, గొర్లి శ్రీనువాసురావు, బుగిడి గోవింద, రొంగలి గోపాలకృష్ణ, వియ్యపుచిన్నా, బొండాతాతారావు, డిఎమ్ ఎల్ నాయుడు, అభి, పైల రామచంద్రరావు, రెడ్డిశ్రీను, రాజానసత్యం,పైలరధాల సన్యాశిరావు, తదితరులు నాయుడుబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజక వర్గంలో నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.




# కూరగాయ రైతులను ఆదుకోవాలని సీపీఎం డిమాండ్..



అరకులోయ : విశాఖ ఏజెన్సీ అరకు. డుంబ్రిగుడ మండలాల కూరగాయల రైతులు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరాయిపంచాయితీ పెద్ద అంజు డా గ్రామములో గురువారం కూరగాయల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయా గ్రామాల ప్రజలకు అడిగి తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కిల్లో సురేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ కరుణ వ్యాధి వ్యాప్తి దృశ్యా పాడేరు ఏజెన్సీలో ని 42 ఈ వారపు సంతలు బందు చేయడం వలన గిరిజన రైతులు పండించిన కాయగూరలు వాణిజ్యపంటలు సంతలో క్రియా విక్రయాలు చేయడానికి వ్యాపారులు లేక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతు నష్టపోతున్నారని అన్నారు పాడేరు ఏజెన్సీ ప్రతి పంచాయతీలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసింది రైతు భరోసా కేంద్రం లో కూరగాయలు అలాగే వాణిజ్య పంటలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం వెంటనే ప్రతి పంచా యతీ కేంద్రంలో కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యుడు కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు.

# కరోనా నిబంధనలు పాటించి వైరస్‌కి దూరంగా ఉండండి

యానాం: నియోజవర్గంలో కరోనా వైరస్ రోజు రోజుకి చురుగ్గా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కరోనా నిబంధనలు పాటించి వైరస్ కి దూరంగా ఉండాలని నియోజకవర్గం లో గల పలు వీధులలో మెగా మై కుల తోపోలీస్ సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, శానిటైజర్ చేతులకు రాసుకోవాలని, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని, నశించే ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలనిమైకేల్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు .ఎస్పీ భక్తవత్సలం నియోజకవర్గంలో 16 మంది బీట్ ఆఫీసర్ లను నియమించి ప్రతి బీట్ ఆఫీసర్ కు ఈ ఫోను లిచ్చి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించడంతో పోలీస్ సిబ్బంది ఈ వైరస్ నిర్మూలన కార్యక్రమం నియోజక వర్గంలో నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమం సిఐ శివ గణేష్ సిబ్బందిని ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమం ప్రజలకు అందే విధంగా ముఖ్య కూడళ్లలో నిర్వహిస్తున్నారు.



# కార్మిక చట్టాలు అమలు చేయాలి




దేవరాపల్లి : ప్రజలు అందరికీ ఉచితవిద్యా, వైద్య ఆరోగ్య సౌకర్యం కల్పించాలని కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ప్రతి ఉపాది కూలికి 7500 ఆర్థిక సాయం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి. వెంకన్న, సి హెచ్. రాజు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన నిరసన లో భాగంగా మండలంలోని ఏ కొత్తపల్లి, వాలాబు, రైవాడ పంచాయతీల్లో గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని, స్వామి నాధన్ కమిటీ సిఫార్సు లు అమలు చేయాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీను, సిహెచ్.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్‌ను తొలగించాలి


ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ గరిమండ గ్రామానికి చెందిన వాలంటీర్ వంద్ర బాలరాజును తొలగించాలని గరిమండ గ్రామానికి చెందిన 50 కుటుంబాలు గురువారం కొయ్యూరు ఎంపిడిఒ మేరీరోజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందించడం లేదన్నారు. విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. కావున వాలంటీర్‌ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొర్రారాంబాబు, కొర్రా మహేష్,ఆనందరావు,రాజుబాబు,కృష్ణారావు,మర్రిశ్రీను పాల్గొన్నారు.

# షాపుల వద్ద భౌతిక దూరం పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి

## విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజకుమారి, ఐ.పి.ఎస్



విజయనగరం : శ్రావణమాసం సందర్భంగా మహిళలు, మార్కెట్‌కు, బట్టల షాపులకు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, షాపుల వద్ద భౌతిక దూరం పాటించేవిధంగా చూడాల్సిందిగా పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ బి. రాజ కుమారి, ఐపిఎస్ గురువారం ఆదేశించారు. లాక్‌డౌన్ అమలు తీరును పరిశీలించేందుకుగాను జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి పట్టణంలో పలు ప్రాంతాలను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. విజయనగరం పట్టణంలోని గంటస్థంబం, బాలాజీ జంక్షను, ఆర్టీసి కాంప్లెక్సు, కోట, కన్యకాపరమేశ్వరి కోవెల, ఎన్‌సిఎస్, నాయుడు ఫంక్షను హాలు ప్రాంతాలను సందర్శించారు. లాక్‌డౌన్ నిబంధనలు అమలులో ఉన్నందున ఉదయం 11 గం॥లకు షాపులు మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులును జిల్లా ఎస్పీ ఆదేశించారు. శ్రావణమాసం సందర్భంగా మహిళలు మార్కెట్‌కు, బట్టల షాపులకు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, షాపుల వద్ద క్యూలైన్లలో నిలబడి భౌతిక దూరం పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ మాస్కు ధరించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. షాపులలో సేనిటైజర్లు అందుబాటులో ఉండే విధంగా, డిజిటల్ పేమెంట్లు ప్రోత్సహించేవిధంగా షాపుల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపార వేత్తలు, ప్రజలు విజయనగరం జిల్లాలో స్వచ్ఛందంగా లాక్‌డౌన్ పాటించేందుకు ముందుకు రావడంతోలాక్‌డౌన్ నిబంధనలు పటిష్టంగా అమలయ్యే విధంగా చూడాలని పోలీసు అధికారులను జిల్లా ఆదేశించారు. కరోనా వ్యాధి వ్యాప్తి జరుగుతున్నదన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రజలు అప్రమత్తం కావాలని, కరోనా నియంత్రణకు మీవంతుగా అత్యవసర పరిస్థితుల్లో మినహా బయటకు రాకుండా పోలీసులకు, పరిపాలనా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఇంటిలో ఉన్నప్పటికి తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, ఎవరితోనైనా మాట్లాడినపుడు కనీసం ఆరడుగుల దూరం పాటించాలన్నారు. అంతేకాకుండా, వీలైనన్ని సార్లు చేతులను సబ్బుతోను, నీరు, సబ్బు అందుబాటులో లేనపుడు శానిటైజరుతోను శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రజలంతా సహకరించి, స్వచ్ఛందంగా లాక్‌డౌను నిబంధనలను పాటిస్తే, కరోనాను అదుపు చెయ్యవచ్చునని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి అన్నారు.

# నెట్ లో హల్చల్ చేస్తున్న చిరు, ఆదిత్యల మాస్క్ చిత్రం



విశాఖపట్నం : నగరానికి చెందిన టివి టూరిజం స్వచ్ఛంద సంస్త వారి ఆద్వర్యం లో కరోనా పై సామాజిక భాద్యతగా ఇటీవలే నెట్ లో విడుదల అయిన మెగా స్టార్ చిరంజీవి అవగాహన చిత్రం "వేర్ మాస్క్ - స్టే సేఫ్ 'నేను సైతం అనే ఉద్యమం లో బాగంగా ప్రజల్లో మాస్క్ యొక్క ప్రాముక్యత తేలేయజేయడానికి తనవంతు సామాజిక స్పృహ తో యువతను నిర్మాత, నటుడు అయినటు వంటి ఆదిత్య భూషణ్ చిరంజీవి చిత్రాన్నితన నటనతో జోడించి ఈ సేవ ఉద్యమం లో పాల్గొని, ప్రజల్ని చైతన్యవంతులు చేసిన చిరు ప్రయత్నం సామాజిక మద్యమాల్లో అత్యంత ఆధారణ పొందింది. వీరుడుకి కావలసింది మీసం మేలేయడం కదూ మాస్క్ దరించడం కూడా వీరత్వమే అనే సందేశం తో నెట్ లో హల్చల్ చేస్తుంది. ఈ సంధర్భంగా రాబ్ ప్రొడక్షన్ హౌస్ ఇంటర్నేషనల్ అధినేత, డైరెక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ ఈ కరొన కేసులు పెరుగుతున్న నేపద్యం లో ప్రజలు అందరూ భౌతిక దూరం పాటిస్తూ కచ్చితంగా మాస్క్ మరియు ఎప్పటికప్పుడు చేతులను శుభ్ర పరచుకోవాలని ఇవే నివారణ మార్గాలని వాటిని అందరూ పాటించి తమతమ కుటుంబా లను, దేశాన్ని కాపాడే ఉద్యమం లో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా ఈ వీడియొ చిత్రాన్ని అందరూ షేర్ చేసి ఈ ఉద్యమం లో పాల్గొనాలని కోరారు.

# పక్కా సర్వేతోనే కరోనా తీవ్రతను అరికట్టగలం



టెక్కలి : గ్రామాల్లో పర్యటించి పక్కాగా సర్వే నిర్వహించినప్పుడే కరోనా తీవ్రతను అరికట్టగలమని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అన్నారు. స్థానిక అంబెడ్కర్ భవనంలో వైద్య అధికారులు, సర్వేలెన్సు బృందాలతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి మండల పరిధిలో ఎన్ని కరోనా కేసులు నమోదయ్యాయి, ఏ విధంగా నియంత్రణకు చర్యలుచేపట్టారు అనే విషయాలను అడిగితెలుసుకున్నారు. పట్టణ పరిధిలో 10కంటోన్మెంట్ జోన్లు, గ్రామాల్లో 10 కంటోన్మెంట్ జోన్లు ఏర్పాటుచేయడమైనదని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా,కె.లీల తెలిపారు. గ్రామాల్లో 10రోజులు పక్కాగా సర్వే నిర్వహించి అనుమానిత లక్షణాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. కోవిడ్ చికిత్సకు అవసరమైన అన్ని రకాల మందులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయన్నారు. రోజుకు రెండు వేల రాపిడి టెస్ట్ లు, నాలుగు వేల లాబ్ టెస్టులు సామర్ధ్యంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు లక్షా 24 వేల కోవిడ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేసారు. కోవిడ్ పాజిటివ్ కేసు నమోదైన చోట ప్రైమరీ, సెకండరీ కాంటాక్ట్ లను గుర్తించి ప్రైమరీ కాంటాక్ట్ లను వి ఎల్ ఎమ్ టెస్టు లు నిర్వహించాలని సూచించారు. గ్రామంలో ప్రతీ ఒక్కరినీ ఆక్సిమిటర్ తో పరీక్షించి 94 శాతం తక్కువ ఆక్సిజన్ నమోదైతే తక్షణమే చికిత్స అందించాలన్నారు. మండల పరిధిలో 2,600 మంది వృద్ధాప్య పించనుదారులు ఉన్నారని వారందరికీ పరీక్షలు జరపాలని, ముఖ్యంగా కోమార్బిడ్ వారిని గుర్తించి పరీక్షలు చేయించాలన్నారు. అనుమానిత లక్షణాలున్న వారు నిర్భయంగా పరీక్షలు చేయించుకోవాలని , తద్వారా ప్రాధమిక దశలో చికిత్స ద్వారా తొందరగా నయంచేసుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ఎస్. సూర్యారావు, ఆర్డీవో ఈట్ల కిషోర్, అడిషనల్ జిల్లా కోవిడ్ కో ఆర్డినేటర్ డా,బాగాది జగన్నాధం, జిల్లా ఆసుపత్రి సూపరెండేంట్ కణితి కేశవరావు, మండల ప్రత్యేక అధికారి డా.మంచుకరుణాకర్ రావు, ఎంపిడిఓ పి.నారాయణ మూర్తి, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

# రొంగలి వరాహ ఉగ్రనరసింహారావు ఆత్మకు శాంతి చేకూరాలి

### బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.చలపతిరావు

విశాఖపట్నం : బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆర్టీఓ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రొంగలి వరాహ ఉగ్రనరసింహారావు ఆకస్మిక మరణం పట్ల బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.చలపతిరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్ర నరసింహారావు తండ్రి అయిన వెంకట జగన్నాథరావు తన అనుచరునిగా ఉంటూ ఎమర్జెన్సీ సమయంలో ఒక సైనికునిలా పని చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ మాట్లాడుతూ నరసింహారావు ఒకవైపు ఆర్టీఓ ఏజెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలను నిర్వహిస్తూ పార్టీ కార్యకర్తగా ఎనలేని సేవలు అందించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ నరసింహ రావు భార్య ఈ మధ్యనే కన్ను మూశారని, ఇంతలోనే ఈయన కూడా మరణించడం అతని కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర మాట్లాడుతూ నరసింహారావుకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని, వారి పెద్దకుమార్తె కనకమహాలక్ష్మి ు బీజేపీ విశాఖపట్నం మహిళా మోర్చాలో కూడా పని చేశారని తెలిపారు.

ఆయన యొక్క కుమారుడు అయిన జిబివి.రవికుమార్ ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ 49 వ వార్డు కార్య దర్శిగా కూడా పార్టీలో సేవలం దిస్తున్నారని, నరసింహారావు కుటుంబం మొత్తం భారతీయ జనతా పార్టీకి అంకితహభావంతో పనిచేస్తు న్నారని, అతని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియచేస్తూ స్వర్గీయ ఉగ్రనరసింహా రావు ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

### కరోనా పెరుగుతున్న దృష్ట్యా

# ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

భీమునిపట్నం : కరోనా కేసులు పెరుగు తున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు అందించాలని, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. కోవిడ్ కేసులు అంతకంతకూ పెరుగుతున్నందున పాజిటివ్ కేసులకు సబందించి ప్రజల్లో ఒక మనో ధైర్యాన్ని అందించాల్సిన అవసరం ప్రభుత్వానిపై ఉందని అన్నారు. రోజురోజుకు కరోనా మర ణాలు పెరుగుతున్న దృష్ట్యా వీరి కుటుం బాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదు కోవాలని, కరోనా రావడం అకస్మాత్తుగా కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కుని కోల్పో వడంతో ఆ కుటుంబం వీధిన పడుతుందని అందువలన మరణించిన వ్యక్తి యొక్క కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రెసియా ఇవ్వాలని, అదేవిధంగా పాజిటివ్ కేసులు, క్వారంటైన్ నుండి వచ్చిన రోగులకు నెలకు 5,000 రూపా యలు చొప్పున ఆర్థిక సహకారం ఆరు నెలల వరకు ఇచ్చినట్లయితే మందుల ఖర్చులు, ఇతరాలు కోసం ఉపయోగ పడతా యని అన్నారు. అనుమానిత పాజిటివ్ కేసు లకు క్వారంటైన్ లో చికిత్స చేసే నిమిత్తం మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజల్లో ఉన్న అభద్రతా భావాన్ని తొలగిం చాలని, మంచి వసతులు కల్పించాలని ఆయన అన్నారు.

# అనంతగిరి మండలంలో మరో కరోనా

అనంతగిరి : అనంతగిరి మండలంలోని తైడా రైల్వే స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్యాంగ్ మెన్ కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది.. గతంలో కేసు నమోదు అయిన వ్యక్తి తో ఈ వ్యక్తి ప్రైమరీ కాంటాక్ట్ వుండడంతో కరోనా సోకింది.

### కొత్తయల్లవరంలో

# కరోనా పాజిటివ్ కేసు

గొలుగొండ : గొలుగొండ మండలం కొత్తయల్లవరం గ్రామంలో కరోనా పాజిటివ్ కేసు నమోదైంది. హైదరాబాద్ నుంచి వచ్చిన యువకుడు ఏరియా ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోగా కరోనా పాజిటివ్ వచ్చినట్లు వైద్యాధికారి తెలిపారు. దీంతో మండలంలో కరోనా పాజిటివ్ సంఖ్య 8కి చేరింది.

# చికిత్స పొందుతూ మల్లేష్ మృతి



పరవాడ : పరవాడ జవహర్ లాల్ నెహ్రూ పార్మసిటీలో ఇటీవలేవిశాఖ సాల్వేంట్ ఫార్మాలో అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే.ఈ ప్రమా దంలో తీవ్రంగా గాయపడిన కెమిస్ట్ మల్లేశ్ ఇప్పటి వరకు చికిత్స పొందుతు పినాకిల్ ఆసుపత్రిలో మృతి చెందారని గనిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

# దళితులపై దాడులు అరికట్టాలి

యానాం : స్థానిక గోలగా బత్తుల వారి వీధిలో గల మీరా టూరిస్ట్ హోమ్ నందు గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, ఇతర ప్రాంతాల్లో దళితులపై జరుగుతున్న దాడులు గూర్చి సమావేశం ఏర్పాటు చేశారు.


ఈ సమావేశంలో వెల్ఫేర్ సంఘ పెద్దలు మాట్లాడుతూ కోరుకొండ లో దళిత మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం ,సీతానగరం మండలం ముని కొడవలి గ్రామానికి చెందిన యువకుడు పై దాడి, పోలీస్ స్టేషన్లో శిరో ముండనం, ప్రకాశం జిల్లా చీరాలలో దళిత యువకుడు మాస్కు ధరించి లేదని పోలీసుల దాడిలో మరణం, మహారాష్ట్రలో అంబేద్కర్ రాజగృహ పై దాడి, తదితర దళితులపై జరుగు తున్న ఈ దాడులపై ఖండిస్తూ ఈ దాడులకు బాధ్యులు అయిన వారిపై దిశా చట్టం, ఎస్సీ,ఎస్టీ తదితర చట్టాల కేసులు నమోదు చేసి పోలీసు సిబ్బందిని విధుల నుండి తొలగించి కఠినముగా శిక్షించాలని ఈ సమా వేశంలో కోరారు.

ఈ కార్యక్రమంలో...

పి విష్ణుమూర్తి, తిరు కోటి నాగేశ్వరరావు, నల్లా సూర్య ప్రకాష్ రావు,గుర్రపు ప్రహ్లాదుడు, కోరపు ముత్యాలు, సబ్బతి శ్రీనివాసరావు, కోరుకొండ ప్రసాదరావు, యడ్ల కుటుంబరావు, పెట్ట హరిబాబు తదితర తదితర వెల్ఫేర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలకు ఆందోళన

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని, కార్మి కులను రైతులను కూలీలను వృత్తి దారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కొయ్యూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఆందోళన చేపట్టారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.సూరిబాబు, డి.లక్ష్మణరావు, కె.చిన్నారావు, కె.గంగరాజు, జి.బాల రాజు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

# కోవిడ్ కేర్ ఆసుపత్రికి ఏర్పాట్లు పరిశీలన కలెక్టర్



టెక్కలి : జిల్లా ఏరియా ఆసుపత్రిలో కోవిడ్ కేర్ ఆసుపత్రి ఏర్పాటుకు అవసరమైన చర్య లును జిల్లా కలెక్టర్ జె.నివాస్, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం పరిశీలిం చారు. వచ్చే బుధవారం నాటికి పనులు పూర్తిచేసి కోవిడ్ కేర్ సెంటర్ ను సిద్ధం చేయాలన్నారు. రోగులు రాకపోకలకు కావలసిన మార్గాలను గుర్తించి పెయింట్ తో మార్కింగ్ చేయాలన్నారు. టాయిలెట్స్, వాషింగ్ రూమ్ లు అనుకూలంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజువారీ ఆసు పత్రికి వచ్చే రోజులకు ఆటంకం లేకుండా యధా విధిగా వార్డులు నిర్వహించాలన్నారు. కోవిడ్ కేర్ సెంటర్ లో 5 ఐసియు, 45 నాన్ ఐసియు గదులను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో మందులు పుష్కలంగా ఉన్నాయని, వేయి మందికి సరిపడా మందులు ముందస్తుగా నిల్వ ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి వైద్యులను, నర్సింగ్ సిబ్బంది నియామకాల ఏర్పాట్లను పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ఎస్. సూర్యారావు, ఆర్డీవో ఈట్ల కిషోర్, అడిషనల్ జిల్లా కోవిడ్ కో ఆర్డినేటర్ డా,బాగాది జగన్నాధం, జిల్లా ఆసుపత్రి సూపరెండేంట్ కణితి కేశవరావు, మండల ప్రత్యేక అధికారి డా, మంచుకరుణాకర్ రావు, ఎంపిడిఓ పి.నారాయణ మూర్తి, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నూనెల శ్రీనువాస్ కి సంతాపం

విశాఖపట్నం : సీపీఎం పార్టీ సభ్యులు, సాహితీ స్రవంతి నాయకులు, విశాఖ పోర్ట్ సీటు నాయకులు కా॥ నూనెల శ్రీనివాస్ జులై 22న రాత్రి 11గంటలకు కేజీహెచ్ లో మరణించారని తెలియజేయటనికి చింతిస్తున్నాను. సీపీఎం గ్రేటర్ విశాఖ నగర కమిటీ కా॥ నూనెల శ్రీనివాస్ కి సంతాపం తెలియజేస్తుంది. విశాఖ పోర్టు కార్మికునిగా చేరిన నుండి కార్మికుల సమస్యలు పై పోరాడుతూ మరోప్రక్క కవి, పాటల రచయిత, సాహితీస్రవంతి విశాఖనగర ప్రధాన కార్యదర్శి కష్టజీవుల కోసం పాటలు, కవితలు రాసి ప్రజాగళన్ని వినిపించిన వ్యాక్తి కా॥ నూనెలశ్రీనువాస్. విశాఖనగరంలో సందర్భనుసారం సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఔత్సాహికులను ప్రోత్సహించేవారు,సామజిక చైతన్యంతో కూడిన పాటలు, కవితలు వ్రాసారు. నూనెలశ్రీనువాస్ కుటుంభానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)గ్రేటర్ విశాఖనగర కమిటీ ప్రగాడ సానుభూతి తెలియజేస్తుంది.





రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖా మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన డా.సీదిరి అప్పలరాజు కుటుంబసభ్యులతో సహా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని గురువారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య ఆసరా కింద రూ. 5 వేలు సాయం

తాడేపల్లి : భవిష్యత్తులో అంగన్‌వాడీ కార్యకలాపాలను మరింత పటిష్టం చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీల్లో నాడు-నేడు, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణపై సమీక్షా సమావేశం నిర్వహించిన సీఎం..ప్రసవం అయిన మహిళలకు ఆరోగ్య ఆసరా కింద ఐదువేల రూపాయలు అందించాలని సీఎం జగన్ ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా వైఎస్సార్ సంపూర్ణ పోషణ అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

గర్భవతులు, బాలింతలు సహా 36 నెలలోపున్న శిశువులను ఒక విధంగా, 36 నుంచి 72నెలల వరకున్న చిన్నారులను మరో విధంగా చూడాల్సి ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలోని పిల్లలకు లెర్నింగ్ స్కిల్స్ కోసం టూల్స్, టీవీ, సహా ప్రత్యేక పుస్తకాలను అందించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా అంగన్‌వాడీల్లో ఆహారం ఎక్కడ తిన్నా ఒకే నాణ్యత ఉండాలన్నారు. ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ -2లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దీనిపై సమగ్రంగా ఆలోచించి ప్రణాళికలు రూపొందించాల్సిందిగా సీఎం ఆదేశించారు. సిలబస్‌పైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# ప్రజల ఆరోగ్యంపై ఇంత నిర్లక్ష్యమా?



అమరావతి: కర్నూలు జిల్లాలో కరోనా బాధితులను అంబులెన్స్‌లో తరలించిన ఘటన మరువక ముందే, మరో ఘటన వెలుగు చూసిందని తెదేపా అధినేత చంద్రబాబు ఆక్షేపించారు. విశాఖలో కరోనా రోగులను ఆర్టీసీ బస్సులో కుక్కి పంపారని ఆయన అన్నారు. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు.ఏపీలో ఆరోగ్య విపత్తు తలెత్తే ప్రమాదముందని చెప్పడానికి ఇదో హెచ్చరిక అని, ఈ వీడియోను చూసి విస్తుపోవాల్సిందే అంటూ తన ట్విటర్‌లో పోస్టు చేశారు.

## కంటైన్మెంట్ జోన్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జివియంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : కరోనా వైరస్ వ్యాప్తి అధికంగా ఉండి, పెక్కు కేసులు నమోదవుతున్నందున, ఆయా కంటైన్మెంట్ జోన్లలోని వార్డు ప్రత్యేకాది కారులు, జోనల్ అధికారులు, కంటైన్మెంట్ బృందాల సభ్యలందరు పరస్పర అవగాహనతో పనిచేయాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా. జి. సృజన అధికారులను కోరారు. జి.వి. ఎం.సి. ప్రధాన విభాగాల అధికారులు, జోనల్ కమిషనర్లు, జోనల్ ప్రత్యేకాధి కారులు, వార్డు ప్రత్యేకాధికారులు, నిషేదిత ప్రాంతాలలో ఏర్పరిచిన వివిధ కమిటీల సభ్యులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వార్డు సచివాలయ పరిధిలో గుర్తించిన కరోనా పేషంట్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి అన్ని స్థాయిల్లోని అధికారులు పగడ్బందీగా పనిచేయాలన్నారు. కంటైన్మెంట్ ప్రాంతాలలో మొదటి, రెండవ వ్యక్తులను గుర్తించడంలో సంబంధిత గ్రూపు సభ్యులు తగు నియమ నిభందనలు పాటించాలన్నారు. జి.వి.ఎం.సి. ప్రధాన విభాగపు అధికారులు చొరవ తీసుకొని, వారి వారి విభాగపు జోనల్ స్థాయి అధికారులు, కోవిడ్ నియంత్రణ విధులపై నిమగ్నమయ్యేటట్లు చూడాలన్నారు. పేషంట్ల రవాణాకు సమస్యలు ఎదురైతే, తన దృష్టికి తేవాలన్నారు. ప్రజారోగ్య విభాగపు అధికారులు కంటైన్మెంట్ జోన్లలో, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగుపర్చాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో, సోడియమ్ హైడ్రో క్లోరైట్ ద్రావణం స్ప్రే చేయడం, బ్లీచింగ్ జల్లించడము వంటి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో, కార్పొరేషన్ అదనపు కమిషనర్లు ఏ.వి. రమణి, వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజనీరు వెంకటేశ్వరరావు, ముఖ్య ప్రణాళికాధికారి విద్యుల్లత, ప్రధాన వైద్య అధికారి కె. ఎల్.ఎస్.జి. శాస్త్రి, డి.సి.ఆర్. ఫణిరామ్. జోనల్ కమిషనర్లు, జోనల్ ప్రత్యేకాధికారులు, వార్డు ప్రత్యేకాధి కారులు, కంటైన్మెంట్ ప్రాంతాల కమిటీ సభ్యులు, కమాండ్ కంట్రోల్ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సర్కార్ చరిత్రాత్మక నిర్ణయం..

## ఆర్మీలో మహిళలకు శాశ్వత కమిషన్ మంజూరు



న్యూఢిల్లీ: భారత సైన్యానికి సంబంధించి నరేంద్ర మోదీ సర్కార్ మరో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఆర్మీలో మహిళలకు శాశ్వత కమిషన్ మంజూరు చేస్తూ రక్షణ శాఖ గురువారం అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో సైన్యంలో మహిళల ప్రాధాన్యత పెరగడంతోపాటు ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న వాళ్ల ఉన్నత పదవులు పొందడానికి అవకాశం లభిస్తుందని రక్షణ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. మహిళలకు శాశ్వత కమిషన్ మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఆర్మీలోని మొత్తం 10 విభాగాల్లోనూ మహిళలకు సమాన హక్కులు లభిస్తాయి. ఈ ఏడాది ప్రారంభంలో సుప్రీంకోర్టు భారత సైన్యంలో పనిచేస్తున్న మహిళా అధికారులకు కూడా శాశ్వత కమిషన్, కమాండింగ్ రోల్స్ ఇవ్వాల్సిందేనని, దానిపై ఉన్న నిషేధం ఎత్తివేయాలని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. భారత సైన్యంలో పనిచేస్తున్న అందరు మహిళాధికారులకు వారు ఎన్ని సంవత్సరాలుగా సర్వీసులో ఉన్నారనే దానితో సంబంధం లేకుండా శాశ్వత కమిషన్ వర్తింపజేయాలని కోర్టు వెల్లడించింది. ఈ ఆదేశాలను మూడు నెలల్లో అమలు చేయాలని సూచించింది. దాంతో కేంద్రం ఎట్టకేలకు మహిళలకు శాశ్వత కమిషన్ మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీని వల్ల ఇకపై ఆర్మీ సర్వీస్ కార్ప్స్, ఆర్డినెన్స్, ఎడ్యుకేషన్ కార్ప్స్, అడ్వకేట్ జనరల్, ఇంజనీర్, సిగ్నల్, ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్-మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల్లోకి మహిళలు ప్రవేశించవచ్చు.

నేటి ఉత్తర్వులతో బాధిత మహిళా అధికారుల కోసం శాశ్వత కమిషన్ సెలక్షన్ బోర్డును నిర్వహించడానికి ఆర్మీ ప్రధాన కార్యాలయం ఇప్పటికే సన్నాహక చర్యలను ప్రారంభించిందని అధికారులు తెలిపారు. అంతేకాక శిక్షణ, శారీరక ఓర్పు, పోస్టింగ్ వంటి అంశాలకు సంబంధింది ప్రస్తుత విధానాలను మార్చేందుకు ఆర్మీ సిద్ధమయ్యింది. త్వరలోనే బాధిత మహిళా అధికారులు అందరికి తమ ఆప్షన్‌ను వినియోగించుకుని, అవసరమైన డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేసే అవకాశం కల్పిస్తామని సెలక్షన్ బోర్డు తెలిపింది. మెడికల్ కార్ప్స్, డెంటల్ కార్ప్స్, మిలిటరీ నర్సింగ్ సర్వీసులను మినహాయించి ఇప్పటివరకు భారత సైన్యంలో మహిళలు కేవలం 3.89 శాతం ఉండగా, నేవీలో 6.7 శాతం, వైమానిక దళంలో 13.28 శాతం మాత్రమే ఉన్నారు.

ఇప్పటివరకు ఆర్మీలో మహిళల ప్రవేశం షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్సి) ద్వారా మాత్రమే జరిగింది. అయితే వారు 14 సంవత్సరాలకు మించి సేవ చేయలేకపోయారు. అయినప్పటికీ, కొంతమందికి పొడిగింపులను కొనసాగించారు. కాని వారికి శాశ్వత కమిషన్ ఇవ్వలేదు. ప్రస్తుతం ఆర్మీలో 300 మందికి పైగా మహిళా అధికారులుకు 14 ఏళ్ల సర్వీస్ పూర్తయ్యింది. వీరంతా ప్రస్తుతం పొడిగింపుపై పనిచేస్తున్నారు. మాతృత్వం, శారీరక పరిమితి, పిల్లల సంరక్షణ, గ్రామీణ నేపథ్యాల వంటి అంశాలను సాకుగా చూపుతూ మహిళలను కమాండ్ స్థాయి పదవులకు తీసుకోలేదు. ప్రస్తుత నిర్ణయంతో ఈ అడ్డంకి తొలగిపోనుంది.



వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కురసాల కన్నబాబు, ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్, రంపచోడవరం శాసనసభ్యులు ధనలక్ష్మి మరియు డిసిసి బాంక్ ఛైర్మన్ అనంతబాబు, బీసీ వెల్ఫేర్ మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'మాల్యా అప్పగింతకు నో టైమ్‌లైన్'



లండన్ : బ్యాంకులకు వేల కోట్ల రూపాయలను ఎగవేసి బ్రిటన్‌లో తలదాచుకుంటున్న లిక్కర్ కింగ్ విజయ్ మాల్యాను భారత్‌కు అప్పగించడం కోసం నిర్దిష్ట గడువును నిర్ణయించడం సాధ్యం కాదని బ్రిటిష్ హై కమిషనర్ సర్ ఫిలిప్ బార్టన్ గురువారం చెప్పారు. విజయ్ మాల్యాను భారత దేశానికి ఎప్పుడు అప్పగిస్తారు? అని అడిగిన ప్రశ్నపై బార్టన్ స్పందిస్తూ, ఇటువంటి అంశాలపై తమ ప్రభుత్వం ఎటువంటి వ్యాఖ్యలు చేయబోదని చెప్పారు. అయితే బ్రిటన్ కోర్టులు స్వతంత్రంగా పని చేస్తాయన్నారు.

నేరస్థులు వేరొక దేశానికి వెళ్ళడం ద్వారా చట్టం నుంచి తప్పించుకుపోవడాన్ని నిరోధించడంలో పోషించవలసిన పాత్ర గురించి బ్రిటన్ ప్రభుత్వం, న్యాయస్థానాలకు తెలుసునని చెప్పారు. ఆన్‌లైన్ మీడియా సమావేశంలో మాట్లాడిన ఫిలిప్ బార్టన్.. నేరస్థులు సరిహద్దులు దాటి వెళ్లినంతమాత్రాన తప్పించుకోలేరని తేల్చిచెప్పారు. అయితే మాల్యాను ఫిబ్రవరిలోనే భారత్‌కు అప్పగించాల్సి ఉండగా, కొన్ని న్యాయపరమైన చిక్కులు ఏర్పడటంతో ఈ కేసు వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ జరుగుతుంది.

తనను భారత్‌కు అప్పగించడం తగదని మాల్యా బ్రిటన్ అత్యున్నత న్యాయస్థానాల్లో చేసిన వాదనలు ఇటీవలే వీగిపోయాయి. దీంతో ఇటీవలె 'శరణార్థి' హోదాలో దేశంలో ఉంటానని మాల్యా బ్రిటన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.

## క్లీన్ షేవ్‌పై క్లారిటీ ఇచ్చిన చిరు



హీరోలందరూ ఇప్పుడు గడ్డాలు, మీసాలు పెంచడాన్ని ఫ్యాషన్‌గా భావిస్తున్నారు. ఈ మధ్య ఏ హీరోని చూశానా.. గుబురు గడ్డం, మీసాలు వేసుకుని దర్శనమిస్తున్నారు. కానీ మెగాస్టార్ చిరంజీవి మాత్రం క్లీన్ షేవ్‌లో దర్శనమిచ్చి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. తాజాగా 'బ్లఫ్ మాస్టర్' చిత్ర టీమ్‌ని తన ఇంటికి పిలిపించుకుని మరీ అభినందించిన చిరు ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఆ ఫొటోల్లో చిరంజీవి లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. కారణం క్లీన్ షేవ్. గడ్డం, మీసం తీసేసి క్లీన్ షేవ్‌లో చిరు కనిపించడంతో రకరకాలు గాసిప్స్ సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి.

ప్రస్తుతం చేస్తున్న 'ఆచార్య'లో చిరు రెండు పాత్రలలో దర్శనమివ్వనున్నారని, రెండో పాత్రలో ఇలా క్లీన్ షేవ్‌లో దర్శనమిస్తారనే వార్తలు బాగా వ్యాపిస్తున్నాయి. దీంతో చిరునే ఈ క్లీన్ షేవ్ వెనుక ఉన్న మర్మాన్ని తెలియజేశారు. ఇది ఏ సినిమా కోసమో అయిన మేకోవర్ కాదని, ఇంటి దగ్గర ఖాళీగానే ఉన్నాను కాబట్టి సరదాగా ట్రై చేశానని వివరణ ఇచ్చారు. ఆచార్య చిత్రంలో ఈ లుక్ ఉండదని, వస్తున్న వార్తల్లో నిజం లేదని చిరు తెలియజేశారు. అయితే సోషల్ మీడియాలో మాత్రం చిరు లుక్‌కి మంచి స్పందన వస్తోంది. ఫిట్‌నెట్ విషయంలో చిరు ఎంత కఠినంగా ఉంటారో అనేదానికి ఇది నిదర్శనం అని చెబుతూ.. యంగ్ హీరోలకు చిరు విసిరిన సవాల్ ఇది అని మెగాభిమానులు సంబరపడిపోతున్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



### మొదటి పేజీ తరువాయి

ఆయన అనుకూల మీడియా పదేపదే కావాలని ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని" మంత్రి అవంతి నిప్పులు చెరిగారు

**13 జిల్లాలను సమానంగా అభివృద్ధి చేస్తాం..**

రాష్ట్రం అభివృద్ధి చెందకుండా ఉండాలనేది చంద్రబాబు కుట్ర అని అవంతి ధ్వజమెత్తారు. మూడు రాజధానుల వెనుక ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు లేవని ఆయన స్పష్టం చేశారు. విశాఖపై ప్రేమతోనో, అమరావతిపై కోపంతోనో మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురాలేదని, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాన్నలదే సీఎం వైఎస్ జగన్ ఉద్దేశ్యమని మంత్రి వివరించారు. ఏర్పాటు వాద ఉద్యమాలు భవిష్యత్తులో రాకూడదని సీఎం జగన్ అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కొందరు రాజకీయ నిరుద్యోగులు ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు.

**ఆగస్టు 15న ఇళ్ల పట్టాలు..**

"భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి త్వరలో సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపన చేస్తారు. అక్కడే అభివృద్ధి ప్రణాళికను ప్రకటిస్తారు. విశాఖ జిల్లాలో 3 కోట్ల 30 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాం. జిల్లాలో రెండు లక్షల మంది లబ్ధిదారులకి ఆగస్టు 15కల్లా ఇళ్ల పట్టాలు అందేలా చూస్తాం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాం. నగరాన్ని రాబోయే రోజుల్లో హరిత విశాఖగా తీర్చిదిద్దుతాం. ప్రజలంతా ఇంటికో మొక్క నాటి ప్రకృతి పరిరక్షణ లో భాగస్వాములు కావాలని" మంత్రి అవంతి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ కృష్ణ మోహన్, అటవీశాఖ కన్జర్వేటర్ రామ్ మోహన్ రావు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఆర్ డి ఓ పి. కిషోర్, డి ఎఫ్ ఓ లక్ష్మణ్, డి ఎఫ్ ఓ అనంతసాగర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com